@vaartanews @mvnewstv
మన వార్త
www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సోమవారం 5 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

3డీ ప్రింటింగ్‌తో పేదల ఇళ్లు

- చంద్రబాబు సర్కారు వినూత్న ముందడుగు
- రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం
- మరో 6 లక్షల ఇళ్ల మంజూరుకు కేంద్రమంత్రి హామీ
- బుర్రిపాలెంలో 3డీ ప్రింటింగ్ టెక్నాలజీతో పైలట్ ప్రాజెక్టు
- 2029 నాటికి పేదలందరికీ ఇళ్లు నిర్మిస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏపీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్ అన్న శివరాజ్‌సింగ్ చౌహాన్

అమరావతి

ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. అత్యాధునిక 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో వేగంగా, పటిష్టంగా, తక్కువ ఖర్చుతో ఇళ్లను నిర్మించే బృహత్తర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2029 నాటికి రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే లక్ష్యంతో, ఏకంగా 9 లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు పట్టాభిషేకం చేయాలని సంకల్పించింది. ఈ మహాయజ్ఞంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ గృహ నిర్మాణ యజ్ఞంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ. దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ఈ సాంకేతికతను వినియోగిస్తున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీబీఆర్ఐ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం బుర్రిపాలెంలో రూ.14 కోట్ల వ్యయంతో 177 ఇళ్లను పైలట్ ప్రాజెక్టుగా నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్‌లకు అధికారులు - మిగతా 3లో

ఏపీ ప్రజల అన్ని ఆశలు నెరవేర్చడం చంద్రబాబు ద్వారానే సాధ్యం

- బుర్రిపాలెంలో శివరాజ్ సింగ్ చౌహాన్
- తెనాలి నియోజకవర్గం బుర్రిపాలెంలో కార్యక్రమం
- 3 లక్షల ఇళ్లకు శంకుస్థాపన
- హాజరైన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్, సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు కోరిక మేరకు మరిన్ని ఇళ్లు ఇస్తామని శివరాజ్ సింగ్ హామీ
- జగన్ పాలనలో ఏపీ నాశనమైందని, పేదల ఇళ్లను అడ్డుకున్నారని విమర్శ
- చంద్రబాబు విజన్‌తో ఏపీ దేశంలోనే నంబర్ వన్ అవుతుందని ఉద్ఘాటన

రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

- కృష్ణం నీళ్లిస్తూ పాలమూరు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్
- రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులని విమర్శలు

శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు..

- శిలాతోరణం వరకు బారులు తీరిన క్యూలైన్లు
- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల అధిక రద్దీ
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండి శిలాతోరణం వరకు చేరిన క్యూలైన్లు
- సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతుందని అంచనా
- శనివారం శ్రీవారిని 91,296 మంది దర్శించుకోగా, హుండీ ద్వారా రూ.5.06 కోట్ల ఆదాయం

ఏపీలో 'తల్లికి వందనం'.. రెండో విడతకు రంగం సిద్ధం

- సుమారు 3.29 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.13,000 జమ
- ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం.. సీఎంవో అనుమతి కోసం నిరీక్షణ
- వచ్చే వారం లేదా రెండు వారాల్లో నిధులు విడుదలయ్యే అవకాశం

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం రెండో విడత నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలపగా, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి తుది అనుమతి రావడమే మిగిలి ఉంది. సీఎంవో నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే నిధులను విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విడతలో భాగంగా అర్హులైన సుమారు 3.29 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ. 13,000 చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి - మిగతా 3లో

'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్) పథకానికి శ్రీకారం

- కడప జిల్లాలో చంద్రబాబు, పవన్ పర్యటన
- రూ.30,156 కోట్ల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా
- రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యం
- ప్రొద్దుటూరులో పథకం ప్రారంభించి, బహిరంగ సభలో ప్రసంగించనున్న నేతలు

అమరావతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్) పథకానికి సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రేపు (అక్టోబరు 5) కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో పర్యటించనున్నారు. వీరిద్దరూ కలిసి ఈ భారీ తాగునీటి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి, - మిగతా 3లో

ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి.. ఒకరి మృతి

- ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా డ్రోన్ల దాడి
- సుమీ నగరంలోని కుసుమ్ గ్రూప్ ప్లాంట్ దాదాపు ధ్వంసం
- దాడిలో ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- దాదాపు రూ.400 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

యుద్ధం విషయంలో భారత్ వ్యూహం మారిందా?

రష్యా, ఉక్రెయిన్‌తో నేరుగా మాటామంతీ

ఉక్రెయిన్ యుద్ధంపై ఇన్నాళ్లూ శాంతి కోసం భారత్ వాదనకే పరిమితం

ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ రెండింటితోనూ నేరుగా చర్చలు

మోదీకి మంచి ఆలోచనలు ఉన్నాయన్న పుతిన్ వ్యాఖ్యల తర్వాత కీలక పరిణామం

=బంంఋ ఖనెత్తుఅవ ఝతీ

ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ వైఖరి ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసినట్లుగా కనిపిస్తోంది. ఇన్నాళ్లూ యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలు–దౌత్యం ద్వారానే సమస్యకు పరిష్కారం సాధ్యమని చెబుతూ వచ్చిన భారత్.. ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్‌తో నేరుగా మాట్లాడుతోంది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్వయంగా వెల్లడించారు. దీంతో ఉక్రెయిన్ యుద్ధ పరిష్కారంలో భారత్ పాత్రపై మరోసారి చర్చ మొదలైంది. న్యూదిల్లీలో జరిగిన మ్యూనిక్ లీడర్స్ మీటింగ్?లో జైశంకర్ ఆ విషయాలను వెల్లడించారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధంపై భారత్ మొదటి నుంచీ ఒకే వైఖరితో ఉందని చెప్పారు. యుద్ధానికి ముగింపు రావాలని, అందుకు చర్చలు, దౌత్యమే మార్గమని స్పష్టం చేశారు. అయితే గత కొన్ని నెలలుగా భారత్ తన ప్రయత్నాలను మరింత పెంచిందని తెలిపారు.

రష్యా, ఉక్రెయిన్‌తో మాట్లాడుతున్నాం

"ఇన్నాళ్లూ మేం శాంతి కోసం వాదిస్తూ వచ్చాం. అయితే ఇటీవలి నెలల్లో దానికి మించి కొంత ఎక్కువగా మేం భాగస్వాములమయ్యాం. రష్యా, ఉక్రెయిన్ రెండింటితోనూ మాట్లాడుతున్నాం" అని జైశంకర్ చెప్పారు. ముఖ్యంగా రెండు దేశాల మధ్య వెంటనే పరిష్కరించగల అంశాలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఇందులో మొదటగా బ్లాక్ సీలో నౌకల రాకపోకలకు భద్రత కల్పించే అంశాన్ని భారత్ తీసుకున్నట్లు జైశంకర్ చెప్పారు. ఉక్రెయిన్ నుంచి ధాన్యం ఎగుమతులు, ఇంధన సరఫరా వంటి అంశాలపైనా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ఒకరిపై ఒకరు దాడులు చేయకుండా ఉండే అవకాశాలపైనా చర్చిస్తున్నట్లు వెల్లడించారు. అంటే యుద్ధాన్ని ఒక్కసారిగా ఆపేయాలనే పెద్ద లక్ష్యంతో మాత్రమే కాకుండా, రెండు దేశాల మధ్య ఉన్న కొన్ని తక్షణ సమస్యలకు పరిష్కారం చూపించే దిశగానూ భారత్ ప్రయత్నాలు చేస్తున్నట్లు జైశంకర్ మాటలను బట్టి అర్థమవుతోంది.

మోదీ ప్రయత్నాలను ప్రశంసించిన పుతిన్

ఈ పరిణామాలకు కొద్ది రోజుల ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని నరేంద్ర మోదీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం కనుగొనే విషయంలో మోదీకి మంచి ఆలోచనలు ఉన్నాయని పుతిన్ చెప్పారు. యుద్ధానికి ముగింపు పలకాలని మోదీ ప్రతి సమావేశంలోనూ ప్రస్తావిస్తుంటారని తెలిపారు. పరస్పరం అంగీకరించగల పరిష్కారం కోసం మోదీ ప్రయత్నిస్తున్నారని పుతిన్ పేర్కొన్నారు. అంతేకాదు, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రి సిబిహా కూడా భారత్ ప్రతిపాదనపై ఇటీవల స్పందించారు. కాల్పుల విరమణకు సంబంధించి తమకు భారత్‌తో పాటు టర్కీ, ఈజిప్ట్, అమెరికా నుంచి ప్రతిపాదనలు వచ్చాయని చెప్పారు. వీటిలో భారత్ ప్రతిపాదన విస్తృతమైనదిగా ఉందని ఆయన పేర్కొన్నారు. బ్లాక్ సీ, ఇంధన మౌలిక వసతులకు సంబంధించిన అంశాలపై కాల్పుల విరమణను పరిశీలించేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని తెలిపారు.

రష్యాతో బంధం– ఇప్పుడు మరింత విస్తృతం

ఇక రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాల గురించి కూడా జైశంకర్ మాట్లాడారు. 1950ల నుంచే ఇరు దేశాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. భద్రత, ప్రాదేశిక సమగ్రత విషయంలో గతంలో సోవియట్ యూనియన్ భారత్‌కు అండగా నిలిచిందని చెప్పారు. అయితే ఇప్పుడు భారత్–రష్యా సంబంధాలు కేవలం రక్షణ రంగానికే పరిమితం కాలేదని జైశంకర్ తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, అణు రంగం, అంతరిక్షం వంటి అనేక రంగాల్లో రెండు దేశాల మధ్య సంబంధాలు విస్తరించాయని చెప్పారు. మొత్తంగా చూస్తే ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరి ఇప్పుడు మాటలకే పరిమితం కాకుండా ఆచరణాత్మక చర్చల దిశగా వెళ్తున్నట్లు జైశంకర్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. రష్యా, ఉక్రెయిన్ రెండింటితోనూ భారత్‌కు ఉన్న సంబంధాలను ఉపయోగించి శాంతి ప్రయత్నాల్లో తన పాత్రను మరింత పెంచే దిశగా న్యూదిల్లీ అడుగులు వేస్తున్నట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి.

ఎటునుంచైనా దాడి చేసే సామర్థ్యం ఇండియాకే సొంతం

భారత్ వద్ద 190 ?అణ్వాయుధాలు!

అంతర్జాతీయ సంస్థ దూరా సంచలన నివేదిక

నో ఫస్ట్ యూజ్ విధానానికి కట్టుబడి ఉన్నా బలమైన ప్రతిదాడికి సిద్ధంగా ఉన్న భారత్

చైనా, పాకిస్థాన్‌లోని ప్రతి మూలను ఛేదించగల 'అగ్ని–5' క్షిపణి

భారతదేశ అణు సామర్థ్యం, రక్షణ శక్తిపై అంతర్జాతీయంగా మరోసారి కీలకమైన నివేదిక వెలువడింది. భారత్ వద్ద ప్రస్తుతం సుమారు 190 అణ్వాయుధాలు అందుబాటులో ఉన్నాయని, శత్రుదేశాల గుండెల్లో నిద్రపోయేలా సుదూర లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించగల అధునాతన క్షిపణి వ్యవస్థలను నిరంతరం ఆధునీకరిస్తోందని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ 'బులెటిన్ ఆఫ్ ద అటామిక్ సైంటిస్ట్స్' వెల్లడించింది. ముందుగా అణుదాడి చేయం అనే సూత్రానికి కట్టుబడి ఉంటూనే శత్రువులు దాడికి పాల్పడితే కోలుకోలేని దెబ్బతీసే రీతిలో భూమి, ఆకాశం, సముద్ర మార్గాల్లో 'న్యూక్లియర్ ట్రయాడ్'ను భారత్ సిద్ధంగా ఉంచుకుంది.

భూమి, ఆకాశం, సముద్రం నుంచి అణు దాడులు చేయగల సామర్థ్యం భారత్‌కు సొంతం

భారత్ తన వద్ద ఉన్న అణు ఆయుధ సంపత్తిని, క్షిపణి పరిధిని అధికారికంగా ఎప్పుడూ బహిర్గతం చేయదు. అయినప్పటికీ, భారత్ వద్ద దాదాపు 190 అణ్వాయుధాలు ఉండే అవకాశం ఉందని అంతర్జాతీయ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇతర దేశాల సహాయం లేకుండా స్వదేశీ సాంకేతికతతో ఉుంఱు అభివృద్ధి చేసిన క్షిపణులు భారత్‌కు బలమైన రక్షణ కవచంగా మారాయని కొనియాడారు. ఆకాశ మార్గంలో అణు దాడులు చేయగల సామర్థ్యంలో మిరాజ్ 2000, జాగ్వార్ విమానాలు ప్రస్తుతం కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో జాగ్వార్ విమానాల స్థానంలో ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేసిన అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు ఈ బాధ్యతలను స్వీకరించనున్నాయి.

నౌకాదళంలోకి మూడో అణు జలాంతర్గామి 'ఞమీ అరిధమన్'

భారత సాయుధ దళాల వెన్నెముకగా నిలిచిన అగ్ని క్షిపణులు సుదూర లక్ష్యాలను ఛేదించగలవు. అగ్ని–ఞ నుంచి అగ్ని–ఞు క్షిపణులు 700 కిలోమీటర్ల నుంచి 3,500 కిలోమీటర్ల కంటే ఎక్కువ పరిధి కలిగి ఉన్నాయి. 6 వేల కిలోమీటర్ల పరిధి కలిగి ఉన్న అగ్ని–5 మొత్తం పాకిస్థాన్, చైనా భూభాగాలతో పాటు మధ్య ఆసియా, రష్యా, ఆగ్నేయాసియా, పశ్చిమాసియా, ఐరోపా ఖండంలోని ప్రధాన భాగాలను లక్ష్యంగా చేసుకోగలదు. అగ్ని–5 ద్వారా ఒకేసారి వేర్వేరు లక్ష్యాలపై దాడి చేసే సాంకేతికతను భారత్ ఇప్పటికే విజయవంతంగా పరీక్షించింది. అణుదాడికి గురైనా సరే, తిరిగి శత్రువుపై భయంకరమైన ప్రతిదాడి చేయడంలో సముద్ర ఆధారిత 'న్యూక్లియర్ ట్రయాడ్' కీలకమైనది. భారత్ తన మూడో స్వదేశీ అణు జలాంతర్గామి 'ఞమీ అరిధమన్'ను నౌకాదళంలో చేర్చింది. ఇప్పటికే సేవలందిస్తున్న ఞమీ అరిహంత్, ఞమీ అరిఘాత్?లతో పాటు ఞమీ అరిధమన్ చేరికతో భారత్ సముద్ర అణు రక్షణ వ్యవస్థ అత్యంత శక్తివంతంగా మారింది. సముద్ర గర్భం నుంచి ప్రయోగించే ఖ–4 క్షిపణులు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి.

ఏఏ దేశాల వద్ద ఎన్ని ఉన్నాయంటే?

ఇదిలా ఉండగా, ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, యుద్ధాల నేపథ్యంలో ఇటీవలి కాలంలో అనేక దేశాలు తమ సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా అణుశక్తి కలిగిన దేశాలు తమ ఆయుధ సంపత్తిని మరింత మెరుగుపరుచుకుంటున్నాయి. ప్రపంచంలో అత్యధిక అణ్వాయుధాలున్న దేశాలుగా అమెరికా, రష్యా ముందు వరుసలో ఉన్నాయి. ఈ మేరకు స్టాక్‌హోమ్ అంతర్జాతీయ శాంతి పరిశోధన సంస్థ (సిప్రి) కొద్దిరోజుల క్రితం ఒక నివేదికలో వెల్లడించింది. రష్యా వద్ద 5,420, అమెరికా వద్ద 5,042 అణు వార్‌హెడ్లు ఉన్నాయని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా అణుశక్తి దేశాలు కలిగిన దేశాలు తొమ్మిది కాగా, వాటి వద్ద మొత్తంగా 12వేలకు పైగా అణ్వాయుధాలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ జాబితాలో యూకే (225), ఫ్రాన్స్ (370), ఉత్తరకొరియా (60), ఇజ్రాయెల్ (90), దేశాలున్నాయి. ఈ ఏడాది జనవరి నాటికి భారత్ వద్ద 190 అణ్వాయుధాలు ఉన్నాయని, అది పాక్? కంటే ఎక్కువేనని సిప్రి నివేదించింది. ఏడాది వ్యవధిలో భారత్ 10 వార్‌హెడ్లను పెంచుకుందని నివేదికలో పేర్కొంది. అలాగే, చైనా వద్ద 620 అణ్వాయుధాలు ఉన్నాయని పేర్కొంది. గతేడాదితో పోలిస్తే బీజింగ్ 20 అణు వార్‌హెడ్‌లను తన ఆయుధాగారంలోకి చేర్చుకుందని తెలిపింది.

శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు..

తిరుమల క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. శ్రీవారి దర్శనార్థం వచ్చిన యాత్రికులతో కొండపై రద్దీ వాతావరణం నెలకొంది. ఇవాళ వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, క్యూలైన్లు వెలుపలికి వచ్చి సుమారు కిలోమీటరు దూరంలోని శిలాతోరణం వరకు చేరాయి. ప్రస్తుతం స్వామివారి సర్వదర్శనానికి (ఎలాంటి టోకెన్లు లేనివారికి) సుమారు 18 గంటల సమయం పడుతోందని అధికారులు అంచనా వేస్తున్నారు. నిన్న శనివారం (అక్టోబర్ 3) ఒక్కరోజే 91,296 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 32,805 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 5.06 కోట్లుగా నమోదైంది. టీటీడీ అధికారులు 4.67 లక్షల లడ్డూలను విక్రయించారు. అలాగే, సుమారు 3.19 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించారు. రద్దీ కారణంగా భక్తుల సౌకర్యార్థం టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. క్యూలైన్లలో ఉన్నవారికి తాగునీరు, అల్పాహారం వంటివి అందిస్తున్నారు. వైద్య సేవలు అవసరమైన వారి కోసం అశ్విని ఆసుపత్రిలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శనివారం నాడు 4,516 మందికి వైద్య సేవలు అందించినట్లు అధికారులు తెలిపారు. భక్తులు సంయమనం పాటిస్తూ టీటీడీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి.. ఒకరి మృతి

రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న వేళ, ఉక్రెయిన్‌లోని భారతీయ ఫార్మా కంపెనీపై భీకర దాడి జరిగింది. రష్యా ప్రయోగించిన డ్రోన్లు సుమీ నగరంలోని 'కుసుమ్ గ్రూప్'కు చెందిన ఫార్మా ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడిలో ప్లాంట్‌లోని ప్రధాన నిర్మాణం దాదాపు పూర్తిగా ధ్వంసమైంది. డ్రోన్ల దాడి చేసిన ప్రాంతం నుంచి భారీగా పొగ కమ్ముకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ దాడి వల్ల సుమారు రూ.400 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. విశేషమేమిటంటే.. రెండేళ్లకు పైగా యుద్ధం జరుగుతున్నప్పటికీ, ఈ ప్లాంట్ నిరంతరాయంగా ఉత్పత్తి కొనసాగిస్తూనే ఉంది. తాజా దాడితో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. భారతీయుడైన రాజీవ్ గుప్తా నేతృత్వంలో కుసుమ్ గ్రూప్ నడుస్తోంది. ఈ సంస్థ 1994లో భారతీయ ఔషధాలను ఉక్రెయిన్‌కు ఎగుమతి చేసే డిస్ట్రిబ్యూటర్‌గా ప్రారంభమై, ఆ తర్వాత సొంత బ్రాండ్లను మార్కెటింగ్ చేసింది. 2009లో సుమీ నగరంలో తయారీ ప్లాంట్‌ను స్థాపించింది. ఈ గ్రూప్ ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్ వంటి 9కి పైగా దేశాలకు 50 రకాల జనరిక్ ఔషధాలను విక్రయిస్తోంది. గత కొంతకాలంగా రష్యా.. చవకైన, వేగవంతమైన షాహెద్ డ్రోన్లతో ఉక్రెయిన్‌పై నిరంతరం దాడులు చేస్తోంది. ఈ డ్రోన్లను అడ్డుకోవడం ఉక్రెయిన్ వాయు రక్షణ వ్యవస్థకు సవాలుగా మారింది. ఇదే సమయంలో, ఉక్రెయిన్ కూడా దేశీయంగా తయారుచేసిన 'ఎఫ్‌పీ–7' బాలిస్టిక్ క్షిపణిని ఈ వారంలో తొలిసారిగా ప్రయోగించినట్లు ప్రకటించింది. దీని పరిధి సుమారు 250 కిలోమీటర్లు కావడం గమనార్హం.

అమెరికా కావాలనే ఒంటరి శక్తిగా మారింది

ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో వేగంగా మారుతున్న సమీకరణాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా మారుతున్న తీరు, చైనా ఎదుగుదల అంతర్జాతీయ స్థితిగతులను ప్రభావితం చేస్తున్న రెండు ప్రధాన అంశాలు అని స్పష్టం చేశారు. ఈ మేరకు జర్మనీలో జరిగిన మ్యూనిచ్ లీడర్స్ మీటింగ్‌లో విదేశాంగ మంత్రి విశ్లేషించారు. ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థలో స్పష్టంగా కనిపిస్తున్న మొదటి మార్పు అమెరికా తన స్థానాన్ని, వ్యూహాన్ని మార్చుకోవడమే. ఆ దేశం ఇటీవల తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అది స్వచ్ఛందంగా, కావాలనే ఒక ఒంటరి శక్తిగా మారుతోందని వ్యాఖ్యానించారు. ఇక్కడ అమెరికా విషయంలో రాడికల్ రీపొజిషనింగ్ అనే పదం ఉపయోగించారు. రాడికల్ రీపొజిషనింగ్ అంటే ఏదైనా సంస్థ లేదా దేశం తన పాత ఇమేజ్, వ్యూహాలను పూర్తిగా మార్చేసి కొత్త విధానాన్ని ఎంచుకోవడం. ఇక్కడ అమెరికా విషయంలో తన పాత విదేశాంగ విధానాలను, వ్యూహాల్ని పూర్తిగా మార్చుకుంటోందని జైశంకర్ స్పష్టం చేశారు. ఇది పరిస్థితుల వల్లే వచ్చిన మార్పు కాదని, విధానపరంగా తీసుకున్న నిర్ణయం అని చెప్పుకొచ్చారు. ప్రతి విషయంలోనూ తానే ప్రపంచానికి పెద్దన్నలా ఉంటూ అందరికీ సాయం చేసే పాత పద్ధతిని పక్కనబెట్టి తన ప్రయోజనాలే ముఖ్యమనే ధోరణివైపు అమెరికా మారిందనే అర్థం వచ్చేలా జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

ఇక రెండో అంశం చైనా గురించి. చైనా తనను తాను అంతర్జాతీయంగా ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన శక్తిగా భావిస్తోందని జైశంకర్ వ్యాఖ్యానించారు. చైనా ఎదుగుదల అంతర్జాతీయ వ్యవస్థను మరింత ప్రభావితం చేస్తోందన్నారు. చైనా ఆర్థిక, రాజకీయ సామర్థ్యాలు కూడా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ఈ క్రమంలోనే అమెరికా– చైనా మధ్య ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొందని జైశంకర్ పేర్కొన్నారు. అయితే ప్రపంచంలో పోటీ కేవలం రెండు అగ్రదేశాలకే పరిమితం కాలేదని, ఈ కారణంగానే ప్రతి దేశం తమ వద్ద ఉన్న శక్తులు లేదా అవకాశాల్ని ఆయుధంగా మలుచుకునే ప్రమాదకర పరిస్థితులకు దారితీసిందని హెచ్చరించారు. ఇలా దీనిని ఇతరులపై ఒత్తిడి తెచ్చేందుకు ఉపయోగించుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు దేశాల మధ్య పరస్పర ప్రయోజనాల కోసం సంబంధాలు కొనసాగుతున్నా, మరోవైపు అవసరమైన చోట తమ బలాలనే అస్త్రాలు ప్రయోగిస్తున్నాయని జైశంకర్ తెలిపారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు కొత్త అవకాశాలు

ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ స్వప్రయోజనాల కోసం పలు ప్రాంతీయ కూటములను ఆశ్రయిస్తున్నాయని జైశంకర్ తెలిపారు. పెద్ద పెద్ద దేశాల వ్యవస్థల కంటే నిర్దిష్ట ప్రయోజనాల కోసం ఏర్పడుతున్న చిన్న సమూహాలే కీలకంగా మారుతున్నాయని జైశంకర్ ఉదాహరణలతో వివరించారు. ఇందులో భారత్ భాగస్వామ్యంతో రూపుదిద్దుకున్న క్వాడ్ (ఞఖాఖాఞ), ఇండియా మిడిల్ ఈస్ట్– యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఞమీఞఞఞఞ), ఇంటర్నేషనల్ నార్త్ సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ (ఞమీఞఞ), ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ (ఞఞఞ), బ్రిక్స్ వంటి వేదికలు నిదర్శనం అని జైశంకర్ చెప్పారు. ఈ కూటముల ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలు పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవడమే కాకుండా, అవసరానికి అనుగుణంగా అమెరికా–చైనాతో కూడా సంబంధాలు కొనసాగిస్తున్నాయని వివరించారు. భవిష్యత్తులో దేశాలు ఒకే దానిపై కాకుండా, తమ ప్రయోజనాలకు అనుగుణంగా అనేక దేశాలతో సంబంధాలు కొనసాగించాల్సి ఉంటుందని చెప్పారు.

అమెరికా– చైనా పోటీపై జైశంకర్ విశ్లేషణ

రెండు అగ్రదేశాలు అమెరికా– చైనా మధ్య తీవ్ర పోటీ నేపథ్యంలో ప్రపంచ దేశాలు బ్యాలెన్సింగ్ వ్యూహాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని జైశంకర్ సూచించారు. అమెరికా– చైనా పోటీని ఆయన గోల్డిలాక్స్ సినారియోతో పోల్చారు. ఇక్కడ రెండు దేశాల మధ్య పరిస్థితి మరీ తీవ్రంగా ఉండకూడదని, అదే సమయంలో మరీ సన్నిహితంగా కూడా ఉండకూడదని, రెండింటి మధ్య సమతుల్యత అవసరం అని వివరించారు.

మాటలకే పరిమితం కాలేదు– నేరుగా రంగంలోకి దిగాం

రష్యా– ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి ముగింపు పలికేందుకు భారత్ తన దౌత్య వ్యూహాన్ని మరింత వేగవంతం చేసిందని జైశంకర్ తెలిపారు. ఇన్ని రోజులు కేవలం చర్చలు, దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించే స్థితి నుంచి ఇప్పుడు ఇరు దేశాలతో నేరుగా చర్చలు జరిపే స్థాయికి భారత్ చేరుకుందని ఆయన తెలిపారు. సంక్షోభాన్ని ముగించడమే తమ ప్రథమ లక్ష్యమని, అందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. గత కొంత కాలంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా యుద్ధాన్ని ముగించాల్సిన సమయం వచ్చిందని బహిరంగంగా చెబుతూనే ఉన్నారు.

ఏపీ ప్రజల అన్ని ఆశలు నెరవేర్చడం
చంద్రబాబు ద్వారానే సాధ్యం

ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్త ఆకాంక్షలు నెరవేర్చగల సత్తా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. చంద్రబాబు ఒక డైనమిక్, డెడికేటెడ్, డెసిసివ్ నాయకుడని, ఆయన విజన్‌కు తాను సెల్యూట్ చేస్తున్నానని కొనియాడారు. తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో జరిగిన 3 లక్షల ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా అవతరించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి, ప్రజల కలలను సాకారం చేయడానికి చంద్రబాబు నాయకత్వం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

టెక్నాలజీతో రాష్ట్రాభివృద్ధికి బాటలు

భవిష్యత్తులో దేశానికి అతిపెద్ద శక్తి టెక్నాలజీయేనని చంద్రబాబు ఎప్పుడో గుర్తించారని శివరాజ్ సింగ్ గుర్తుచేశారు. "ఆయన దూరదృష్టితోనే ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రాన్ని గ్లోబల్ ఐటీ హబ్‌గా ప్రపంచానికి పరిచయం చేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఏఐ, డేటా సెంటర్లు, క్వాంటం టెక్నాలజీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో ఏపీలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నారు. అమరావతి అభివృద్ధిపై ఆయన విజన్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఆయన నిబద్ధత, కఠోర శ్రమతో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఐకాన్‌గా నిలుస్తుంది" అని చౌహాన్ పేర్కొన్నారు.

జగన్ పాలనలో సర్వనాశనం

గత ఐదేళ్లలో జగన్ తన విధ్వంసకర వైఖరితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని చౌహాన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రధాని నరేంద్ర మోదీ పేదల ఇళ్ల కోసం నిధులు పంపితే, జగన్ ప్రభుత్వం తన వాటా ఇవ్వకుండా ఆ పథకాన్ని నీరుగార్చింది. పేదల సొంతింటి కలను చిదిమేసింది. కేంద్రం పంపిన నిధులను దారి మళ్లించి పాపం చేసింది. జగన్‌ను ఏపీ ప్రజలు ఎప్పటికీ క్షమించరు" అని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వం సరిగ్గా పనిచేసి ఉంటే, ఈపాటికే పేదలందరికీ ఇళ్లు ఉండేవని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్రాన్ని రాజధాని లేకుండా వదిలేస్తే, జగన్ మూడు రాజధానుల ఆటతో గందరగోళం సృష్టించారని దుయ్యబట్టారు.

పేదలందరికీ పక్కా ఇళ్లు.. కేంద్రం భరోసా

చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పేదలందరికీ ఇళ్లు కట్టించాలని సంకల్పించారని శివరాజ్ సింగ్ తెలిపారు. "కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాష్ట్రానికి 76,000 ఇళ్లు మాత్రమే వస్తాయని అధికారులు చెప్పారు. కానీ చంద్రబాబు గారు అందరికీ ఇళ్లు కావాలని, ఇంకా ఎక్కువ కేటాయించాలని ప్రధాని మోదీని కోరారు. ఆయన విజ్ఞప్తి మేరకు తొలి విడతగా 3 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. ఇవాళ బాబు గారు ఇవి కూడా చాలవు, మరో 6 లక్షల ఇళు ్ల కావాలని అడిగారు. తప్పకుండా ఇస్తాం. ఈ 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక, మళ్లీ 3 లక్షలు, ఆ తర్వాత మరో 3 లక్షలు ఇచ్చి రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను ప్రధాని మోదీ ఆశీస్సులతో, చంద్రబాబు నాయకత్వంలో నెరవేరుస్తాం" అని హామీ ఇచ్చారు. బుర్రిపాలెంలో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇళ్లు నిర్మించడం దేశానికే ఆదర్శమని, ఇది సమయాన్ని, ఖర్చును తగ్గిస్తుందని ప్రశంసించారు.

మోదీ-బాబు నాయకత్వంలో 360 డిగ్రీల అభివృద్ధి

ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, ఇక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చేస్తున్నారని చౌహాన్ అన్నారు. "మోదీ, బాబు అంటే ఒకటి ం ఒకటి = రెండు కాదు.. ఒకటి ం ఒకటి = పదకొండు. వారితో పవన్ కల్యాణ్ కూడా తోడయ్యారు. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తారు. అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో చట్టం చేశాం. రాష్ట్రానికి రూ. 15,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాం. జగన్ సర్కారు పక్కన పెట్టిన పోలవరం ప్రాజెక్టును 100 శాతం కేంద్ర నిధులతో పూర్తి చేస్తాం" అని స్పష్టం చేశారు.

మహిళలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్రంలోని ఏ సోదరి పేదరికంలో ఉండకూడదనే లక్ష్యంతో 'లఖ్‌పతి దీదీ' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 23 లక్షలుగా ఉన్న లఖ్‌పతి దీదీల సంఖ్యను 60 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు. మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే 'సరస్ మేళా'ను తొలిసారిగా ఢిల్లీ నుంచి బయటకు తీసుకొచ్చి, అక్టోబర్ 15న విజయవాడలో నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఇది మహిళల పాలిట కుంభమేళా అవుతుందన్నారు. రైతుల కోసం కేంద్రం ఇస్తున్న రూ. 6,000కు అదనంగా, చంద్రబాబు 'అన్నదాత సుఖీభవ' కింద మరో రూ. 14,000 కలిపి మొత్తం రూ. 20,000 అందించి రైతులకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రాన్ని హార్టికల్చర్ హబ్‌గా మార్చి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని భరోసా ఇచ్చారు. "చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఇక సర్వైవింగ్ స్టేట్ కాదు, షైనింగ్ స్టేట్‌గా మారింది. ఆస్పిరేషనల్ ఆంధ్ర, యాంబిషియస్ ఆంధ్ర, ఆసమ్ ఆంధ్రగా రూపుదిద్దుకుంటోంది. ప్రతి ఒక్కరి కలలను నెరవేర్చే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది" అని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ప్రసంగాన్ని ముగించారు.

ఐదేళ్ల సర్వీసులో నాలుగు అవార్డులు సాధించిన ఉద్యోగి

మనం చేసే పని చిన్నదా, పెద్దదా అనేది ముఖ్యం కాదు, ఎంత నిబద్ధతతో చేస్తున్నామనేదే ముఖ్యం. అంకితభావంతో పనిచేసేవారికి వెంటనే ఫలితం కనిపించకపోయినా, దీర్ఘకాలంలో మాత్రం తప్పక గుర్తింపు లభిస్తుంది. అంతేగాక వారు సాధించే విజయాలు, గౌరవం సమాజంలో, సంస్థలో చాలా గొప్పగా ఉంటాయి. కష్టపడి పనిచేసే గుణం ఎప్పుడూ వృథా పోదు. అది మనల్ని ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుంది. అలాగే బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించడం ద్వారా అధికారుల్లో, సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. అందులోనూ ప్రభుత్వ విధుల్లో అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుంది. చేస్తున్నది చిన్న ఉద్యోగమైనా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే ఉన్నతస్థాయి పురస్కారాలు సైతం దక్కుతాయి. ఇందుకు పోలవరం జిల్లా వరరామచంద్రాపురం మండలంలోని వడ్డిగూడెం-1 అంగన్‌వాడీ కార్యకర్త పి.లక్ష్మీకుమారి నిదర్శంగా నిలుస్తున్నారు. విధుల్లో చేరిన ఐదేళ్లలోనే నాలుగు అవార్డులు అందుకున్నారు. వీటిలో ఒకటి జాతీయస్థాయి పురస్కారం కావడం విశేషం.

అంకితభావంతో

వడ్డిగూడెం పంచాయతీలోని ధర్మతాళ్లగూడెం గ్రామానికి చెందిన లక్ష్మీకుమారి అదే పంచాయతీలోని వడ్డిగూడెం-1 అంగన్‌వాడీ కేంద్రంలో అయిదేళ్ల క్రితం కార్యకర్తగా విధుల్లో చేరారు. సమయపాలన, పరిశుభ్రతకు ఆమె ప్రాధాన్యం ఇస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని శుభ్రంగా ఉంచడంతో పాటు ప్రీస్కూల్ పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యా బోధన చేస్తున్నారు. లబ్ధిదారులకు పౌష్టికాహారం, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ అవి అందేలా చూస్తున్నారు.

కిచెన్ గార్డెన్ నిర్వహణ

కేంద్రం వద్ద ఉన్న కొద్దిపాటి స్థలంలో కిచెన్‌గార్డెన్ ఏర్పాటు చేసి అరటి తదితర పండ్ల మొక్కలు పెంచుతున్నారు. చేతికి వచ్చిన కాయలు, పండ్లను లబ్ధిదారులతో పాటు, గ్రామస్థులకు అందిస్తున్నారు.

సాధించిన అవార్డులు :

26 జనవరి 2025: చింతూరు ఐటీడీఏలో ఉత్తమసేవా పురస్కారం

26 జనవరి 2026: దిల్లీలో జాతీయస్థాయిలో ఉత్తమసేవా అవార్డు

ఈ ఏడాది మార్చి: మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో మహిళా రత్న అవార్డు

గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ అంగన్‌వాడీ అవార్డు

పనిని దైవంగా భావిస్తా : ' నేను పనిచేస్తున్న అంగన్‌వాడీ కేంద్రంలో మొత్తం 58 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో 22 మంది ప్రీస్కూల్ పిల్లలు. బాలింతలు, గర్భిణులు 16 మంది, ఇతరులు 20 మంది ఉన్నారు. వారికి మెరుగైన సేవలు అందించడం నా బాధ్యతగా భావిస్తున్నా. పనిని దైవంగా భావించి విధులు నిర్వహిస్తున్నా. గ్రామస్థులు సహకరిస్తున్నారు. అధికారులు ప్రోత్సహిస్తున్నారు' అని అంగన్‌వాడీ కార్యకర్త పి.లక్ష్మీకుమారి తెలిపారు.

ఆర్టీసీలో 'కాంట్రాక్ట్' కండక్టర్లు!
ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా వ్యవస్థలో సరికొత్త మార్పులు

ఏపీఎస్‌ఆర్టీసీలో కండక్టర్ల కొరతను అధిగమించేందుకు అధికారులు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. తొలిసారిగా ప్రైవేటు వ్యక్తులను కండక్టర్లుగా తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నారు. పొరుగు సేవలు (ఔట్‌సోర్సింగ్), కాంట్రాక్ట్ లేదా ఆన్‌కాల్ విధానం ద్వారా అర్హులైన వ్యక్తులతో విధులు నిర్వర్తించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో సుమారు 3,600 మంది డ్రైవర్లు, 2,400 మంది కండక్టర్ల కొరత ఉంది. ప్రతి నెలా వయసు పైబడిన ఉద్యోగులు పదవీ విరమణ పొందుతున్నారు. దానికి తగ్గట్లుగా కొత్త నియామకాలు మాత్రం జరగడం లేదు. కండక్టర్ల కొరత ఉండటంతో అనేక డిపోల్లో బస్సు సర్వీసులను ఆకస్మికంగా రద్దు చేయాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఉన్న రెగ్యులర్ కండక్టర్లతోనే డబుల్ డ్యూటీలు వేయించి సర్దుబాటు చేసే ప్రయత్నం చేస్తున్నా, సమస్య మాత్రం పూర్తిగా తీరడం లేదు.

డ్రైవర్లకు ఇప్పటికే ఆన్‌కాల్ విధానం

డ్రైవర్ల కొరతను తీర్చేందుకు ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ఆన్‌కాల్ విధానాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్లో ప్రతిరోజూ దాదాపు 1,800 మంది ఆన్‌కాల్ డ్రైవర్లతో బస్సులు నడిపిస్తున్నారు. రోజువారీ అవసరాల కోసం రెగ్యులర్ డ్రైవర్లు పోను, అదనంగా అవసరమైన వారిని బయట నుంచి తీసుకుంటున్నారు. వీరికి రోజుకు రూ.1,000 చొప్పున పారితోషికం చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఇదే తరహాలో కండక్టర్లను కూడా తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు.

తెలంగాణ మోడల్ పరిశీలన

కండక్టర్ల నియామకం కోసం తెలంగాణ ఆర్టీసీ అమలు చేస్తున్న విధానాన్ని ఏపీ అధికారులు లోతుగా అధ్యయనం చేస్తున్నారు. తెలంగాణలో ఏడాది కాలంగా కాంట్రాక్టర్ల ద్వారా పొరుగు సేవల కింద కండక్టర్లను తీసుకుంటున్నారు. ఈ విధానంలో ఒక్కో డిపో పరిధిలో కాంట్రాక్టర్ ఆర్టీసీకి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. డిపోకు రోజుకు ఎంతమంది కండక్టర్లు అవసరమో, అంతమందిని ఆ కాంట్రాక్టరే సమకూర్చాలి. డ్యూటీ సమయంలో టికెట్ ఛార్జీల వసూళ్లలో నగదు తేడా వచ్చినా, టికెట్ జారీ యంత్రం (టిమ్) పాడైనా, కాంట్రాక్టర్ చెల్లించిన డిపాజిట్ నగదు నుంచే రికవరీ చేస్తారు. ఈ కాంట్రాక్ట్ విధానాన్ని ఏపీఎస్‌ఆర్టీసీలో సైతం అమలు చేస్తే ఎలా ఉంటుందనే కోణంలో అధికారులు ముమ్మరంగా చర్చలు జరుపుతున్నారు. ప్రత్యామ్నాయంగా ఇంకా ఏవైనా మెరుగైన విధానాలు ఉన్నాయా అని కూడా ఆరా తీస్తున్నారు. ఈ అంశంపై త్వరలోనే ఓ స్పష్టమైన నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి.

3డీ ప్రింటింగ్‌తో పేదల ఇళ్లు..

-మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీ గురించి వివరించారు.

ఈ విధానంలో కేవలం 10 రోజుల్లోనే ఒక ఇంటి నిర్మాణం పూర్తి చేయవచ్చని, ఇది ఎంతో పటిష్టంగా ఉంటుందని తెలిపారు. ఈ ఇళ్లలో బయటి వాతావరణంతో పోలిస్తే ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని, ఇది పేదలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో చేపడుతున్న ఈ 3డీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు.

9 లక్షల ఇళ్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేదలకు సొంతిల్లు వారి ఆత్మగౌరవాన్ని పెంచుతుందని, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి సాధారణ కోటా కింద 75 వేల ఇళ్లు మాత్రమే ఉండగా, తన విజ్ఞప్తి మేరకు కేంద్రం 3 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని చెప్పారు. ఈ 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలోపే మరో 3 లక్షలు, వచ్చే ఏడాది ఇంకో 3 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని, మొత్తంగా 9 లక్షల ఇళ్లకు కేంద్రం సహకరిస్తోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల ఇళ్లను రద్దు చేశారని, నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో స్థలాలు ఇచ్చి పేదలను మోసం చేశారని విమర్శించారు.

షైనింగ్ ఆంధ్రాగా ఏపీ: శివరాజ్‌సింగ్ చౌహాన్

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఇక "షైనింగ్ ఆంధ్రా, అడ్వాన్స్‌డ్ ఆంధ్రా, అచీవింగ్ ఆంధ్రా"గా మారబోతోందని కొనియాడారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న చంద్రబాబు సంకల్పం గొప్పదని ప్రశంసించారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తున్నారని, రాష్ట్రంలోని అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు సుఖంగా ఉండాలనే విధానంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్.. ఒక లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి, వారికి నూతన వస్త్రాలు అందించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. వేదికపై లక్ష్మీ అనే మహిళకు ఇంటి పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని కుప్పంకు వెళుతున్నాయని, కానీ మన మహబూబ్‌నగర్ రైతులకు మాత్రం చుక్క నీరు అందడం లేదని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లే రాష్ట్రం నేడు కరవుతో అల్లాడుతోందని విమర్శించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ప్రభావిత మండలాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరవు మండలాలను ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందన్నారు. "నార్లాపూర్ రిజర్వాయర్‌పై కొంతైనా ఖర్చు చేసి ఉంటే, ఈరోజు దాన్ని నింపుకొని కల్వకుర్తి ఆయకట్టుకైనా నీరందించే అవకాశం ఉండేది. దానివల్ల భూగర్భ జలాలు కూడా పెరిగేవి" అని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. పాలమూరు-రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను నింపకుండా మన నీటిని ఏపీకి తరలిస్తున్నారని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 6-7 గంటల కోతలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి మొదలైందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కరవుతో నష్టపోతున్న రైతులకు, ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని, 60 నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌లు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని కవిత భరోసా ఇచ్చారు.

ఏపీలో 'తల్లికి వందనం'.. రెండో విడతకు రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

సంవత్సరం విద్యార్థులు ఈ జాబితాలో ఉన్నారు. వీరితో పాటు, గతంలో సాంకేతిక కారణాలు, ఇతర మార్పుల వల్ల డబ్బులు అందని వారికి కూడా ఈ విడతలో నిధులు అందించనున్నారు. అధికారులు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితాను సిద్ధం చేశారు. నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్‌కు ఆర్థిక శాఖ కూడా ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఈ ఫైల్ సీఎంవో వద్ద తుది ఆమోదం కోసం ఉంది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి లభించిన వెంటనే, ఒకటి రెండు వారాల్లో లేదా వచ్చే వారంలోనే నిధులు జమ అయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో, లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ అయ్యిందా లేదా, ఈ-కేవైసీ పూర్తయిందా అనే వివరాలను సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థి, తల్లి ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ వంటివి సరిగ్గా ఉంటే నిధులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో జమ అవుతాయని వారు స్పష్టం చేశారు.

'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్) పథకానికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

జాతికి అంకితం చేస్తారు. అధికారిక షెడ్యూల్ ప్రకారం, సోమవారం ఉదయం 11:20 గంటలకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్‌కు సంబంధించిన ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై వారు ప్రజలకు వివరించే అవకాశం ఉంది. నేతల పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఇందుకోసం సుమారు రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కొత్త గృహ కుళాయి కనెక్షన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ముఖ్యంగా, తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచివెళ్లే గ్రామీణ మహిళల కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వంలో ఇది ఒక కీలకమైన గ్రామీణ సంక్షేమ కార్యక్రమంగా నిలవనుంది.

అంగన్వాడీ కేంద్రాలు ఆరో దశాబ్దంలోకి అడుగుపెట్టడం గర్వకారణం:

ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీమతి లీలా కుమారి

అల్లవరం, అక్టోబర్ 3 (మీ వార్త విలేఖరి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మరియు ఐసీడీఎస్ కేంద్రం సూచనలతో, అల్లవరం మండలం గోడిలంక గ్రామం, ఇందిరమ్మ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం నెం. 57లో సెంటర్ టీచర్ శెట్టిబత్తుల రత్నకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటై 51 సంవత్సరాలు పూర్తి చేసుకుని, ఐదు దశాబ్దాలను దిగ్విజయంగా ముగించుకుని ఆరో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.

?ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీమతి లీలా కుమారి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఐదు దశాబ్దాలుగా అంగన్వాడీ కేంద్రాలు సమాజంలో పిల్లల, తల్లుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని వారు కొనియాడారు.

?ఈ వేదికగా ఆమె పిల్లల ఆరోగ్య సూత్రాలు, పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. అలాగే, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన ప్రత్యేక ఆహారపు అలవాట్లు, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధ గురించి సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రత్యేకంగా లీలకుమారి అభినందించారు. ?అనుభవజ్ఞులైన సిబ్బందికి గుర్తింపు అవసరమని వారిని సన్మానించాలని అభిప్రాయపడుతూ గత 36 సంవత్సరాలుగా ఎంతో బాధ్యతాయుతంగా అంగన్వాడీ కేంద్రం నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన టీచర్ శెట్టిబత్తుల రత్నకుమారి గారికి మరియు సహాయకురాలు పెనుమాల భవాని గారికి పిల్లల తల్లులు, కేవీపీఎస్ జిల్లా నాయకులు శెట్టిబత్తుల తులసి దుర్గారావు, మరియు గ్రామ పెద్దలు ఘనంగా దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. తదుపరి

?తల్లులకు పిల్లలకు బాలింతలకు సేవలందిస్తున్న ఆశవర్కర్ చంద్రకళ గారిని సన్మానించడం మరియు తన పిల్లలను ప్రతిరోజూ శ్రద్ధగా అంగన్వాడీ కేంద్రానికి పంపిస్తున్న పలువురు తల్లులను గుర్తించి, వారిని ఈ కార్యక్రమంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీమతి లీలా కుమారి ను అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు. ?ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లులు, మరియు హెల్త్ విభాగం ఆశవర్కర్ చంద్రకళ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

ఐకెపి బిల్డింగ్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలి.

నారపోగు ప్రసాద్, షేక్ మహారాజ్ డిమాండ్ .

తల్లాడ మీ వార్త ప్రతినిధి.5.10.2026 తల్లాడ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ పక్కన నిర్మించడానికి సిద్ధంగా ఉన్న ఐకెపి బిల్డింగు నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆ ప్రాంతంలో అంబేద్కర్ భవన్ మరియు వాలీబాల్ క్రీడా ప్రాంగణం ఉండడం చేత నిత్యం మండలంలో ఉన్న యువకులు వాలీబాల్ ఆడుతూ ఉంటారు, ఆ వాలీబాల్ ఏడ ప్రాంగణం పక్కనే గతంలో లాంగ్ జంప్ ఐజంపు తదితర ఆటలు కూడా ఆడేవారు జిమ్ము కోసం ఏర్పాటు చేసిన స్థలం అది ఆ స్థలంలో ఐకెపి సిబ్బంది బిల్డింగ్ భవనాన్ని ప్రారంభించడానికి ఇప్పుడు సిద్ధ పడ్డారు. కానీ అది గతంలోనే క్రీడా ప్రాంగణాలకు ఏర్పాటు చేసిన స్థలం అట్టి స్థలంలోకి మరి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకుండా ఉండాలని సూచిస్తున్నాం. ఐకెపి సిబ్బందికి నిత్యం ఏవో ఒక మీటింగులు ఉంటాయి. ఈ క్రమంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగా గుర్తించి ఆ పనులను అక్కడ నిలిపివేసి,గతంలో ఐకెపి బిల్డింగుల నిమిత్త ం శంకుస్థాపనలు కూడా జరిగాయి. ఆ ప్రాంతంలో కానీ, ఎన్ఎస్పి స్థలాల సమీపంలో కూడా ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఆ ప్రాంతాలలో ఆ పనులను ప్రారంభించడం చేత అటు ఐకెపి సిబ్బందికి,ఇటూ యువ క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగవని,తద్వారా యువ క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చినట్లు కూడా ఉంటుందని వివిధ ప్రభుత్వ సర్వీసుల్లో వారు పాల్గొని భవిష్యత్తులో రాణించేందుకు అవకాశం ఈ వాలీబాల్ క్రీడలు ఉపయోగపడతాయని గుర్తు చేస్తున్నాము, కావున మనసులో పెట్టుకొని వాటిపై విచారణ జరిపి ప్రస్తుతం జరుగుతున్న ఐకెపి పనులను నిలుపుదల చేసి ప్రజలు సూచించిన ఆయా ప్రాంతాలలో బిల్డింగ్ నిర్మాణ పనులు చేపట్టితే ఐకెపి సిబ్బందికి కూడా శ్రేయస్కరంగా ఉంటుందని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు ధరావత్ కృష్ణ,ఉపేందర్, మొక్క సైదులు,పెరిక శ్రీను, రవి,యాసిన్,మోషే,నాగ, సత్యనారాయణ, రామారావు మహారాజ్, సంపత్,విజయ్,అజయ్, హుస్సేన్,మధరా, పుల్లారావు,ముస్తఫా,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో జనసేన జెండా ఎగరేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలి.

రాబోయే స్థానిక ఎన్నికల విజయమే లక్ష్యం.

జీనాబాడు,పినకోట,కివర్ల పంచాయతీల్లో మండల అధ్యక్షుడు చిట్టం మురళి విస్తృత పర్యటన.

అనంతగిరి,అక్టోబర్ 04 (మీ వార్త) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి జనసైనికుడు ఇప్పటి నుంచే గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో మమేకం కావాలని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి పిలుపునిచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ ప్రతి గ్రామంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అనంతగిరి మండలంలోని జీనాబాడు,పినకోట,కివర్ల పంచాయతీల పరిధిలో చిట్టం మురళి విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో జనసైనికులు,పార్టీ నాయకులు,ప్రజలను కలుసుకుని స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రతి గ్రామం జనసేనకు బలమైన పునాది కావాలి

స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకమైనవని,ప్రతి గ్రామంలో జనసైనికులు ప్రజలకు అందుబాటులో ఉండాలని మురళి సూచించారు. జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే గ్రామాల్లో కనిపించడం కాదు..ప్రజల కష్టాల్లో, సమస్యల్లో నిరంతరం మనం ఉండాలి. ప్రతి గ్రామానికి వెళ్లండి..ప్రతి కుటుంబాన్ని పలకరించండి..ప్రజల సమస్యలను తెలుసుకోరి. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన విజయమే మనందరి లక్ష్యం" అని చిట్టం మురళి జనసైనికులకు దిశానిర్దేశం చేశారు.

కివర్ల జాలడలో జనసైనికులుకు ఘన స్వాగతం

కివర్ల పంచాయతీ పరిధిలోని జాలడ గ్రామంలో చిట్టం మురళికి మహిళలు,గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వివరించిన సమస్యలను ఓపికగా విన్న మురళి, వాటి వివరాలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పినకోట పంచాయతీ పరిధిలోని చీడిమెట్టు,బొర్రాపాలెం తదితర ప్రాంతాల్లో కూడా ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడారు.

ప్రజల సమస్యలే జనసేన ప్రధాన అజెండా

జనసేన పార్టీకి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా అని చిట్టం మురళి పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీరు,రహదారులు,విద్యుత్,పారిశుద్ధ్యం, రవాణా,మౌలిక వసతులు తదితర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిరంతరం నిలబడాలని కార్యకర్తలకు సూచించారు. "గ్రామ ప్రజలతో మన సంబంధం మరింత బలపడాలి. ప్రజల సమస్యలను తెలుసుకుని,వాటి పరిష్కారం కోసం ముందుండే పార్టీగా జనసేనను ప్రతి గ్రామంలో నిలబెట్టాలి. స్థానిక ఎన్నికల్లో జనసేన జెండా ఎగరడమే మన లక్ష్యం" అని మురళి స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జనసేన పార్టీ మండల కార్యదర్శి పాంగి లక్ష్మణ్,బి సంజీవ్ రావు,సాగర మధు,డి.చంటి,పంచాయతీ నాయకులు జమ్మ రాజు,దేముడు,పైడితల్లి, గడ్డిదొర,శేషు,దేముడు తదితరులు పాల్గొన్నారు.

పిల్లెం వెంకయ్య హత్యపై మరోసారి లోతైన దర్యాప్తు చేపట్టాలి, గ్రామస్తులు..

నిందితులను కఠినంగా శిక్షించాలంటూ జాతీయ రహదారిపై గ్రామస్తులు రాస్తారోకో.

జీలుగుమిల్లి , (మీ వార్త ప్రతినిధి) మండలం, లోని దర్భ గూడెం గ్రామంలో గత నెల 29 వ తారీకు రాత్రి పిల్లెం, వెంకయ్య హత్య తో గ్రామం అట్టుడికింది, ఈ కేసును జీలుగుమిల్లి పోలీసులు 48 గంటల్లో చేదించినప్పటికీ, హత్య నేరం ఒప్పుకున్న నిందితుడు, బొమ్ము అజయ్ కి సహకరించిన కొంతమంది నిందితులు తప్పుకున్నారని, మృతుడు పిల్లెం వెంకయ్య కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు, ఆదివారం దర్భ గూడెంలో, పిల్లెం చైతన్య (వెంకయ్య కుమారుడు) పత్రికా సమావేశం నిర్వహించి పలు అనుమానాలు వ్యక్తం చేశారు, నిద్రిస్తున్న వ్యక్తిని నరికితే ఆ ప్రదేశం అంతా రక్త సిక్తం అవుతుందని, ప్రాణం పోయే చివరి నిమిషంలో, దేహం గిలగిలా కొట్టుకున్న ఆనవాళ్లు కూడా లేవని, పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి హత్య వేరేచోట చేసి మిగతా వారి సహాయంతో తెల్లవారుజామున గ్రామంలో ఉన్న కుంతీదేవి ఆలయం వద్ద మృతదేహాన్ని పడుకోబెట్టరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు జాతీయ రహదారిపై రాస్తా రోకో నిర్వహించారు. పిల్లెం వెంకయ్య ని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, హత్య కేసుని లోతుగా విచారణ చేసి నిందితుడికి సహకరించిన వ్యక్తులను కూడా వెంటనే అరెస్టు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల నాయకులతో కలిసి పోరాటాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు. ఘటనా స్థలానికి, ఏఎస్ ఐ సుబ్బారావు చేరుకొని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళతామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు..

గూటాలలో పొన్నా వీర రాఘవులు శతజయంతి వేడుకల్లో

మాజీ పోలవరం మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) సుంకర వెంకటరెడ్డి

పోలవరం మీ వార్త అక్టోబర్ 4 పోలవరం మండలం గూటాల గ్రామంలో పొన్నా వీర రాఘవులు శతజయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ పోలవరం మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) సుంకర వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్నా వీర రాఘవులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను ఈ సందర్భంగా సుంకర వెంకటరెడ్డి స్మరించుకున్నారు. పొన్నా వీర రాఘవులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. శతజయంతి కార్యక్రమంలో పొన్నా వీర రాఘవులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామస్తులు కూడా కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా పొన్నా వీర రాఘవులు సేవలను పలువురు కొనియాడారు.

ఘనంగా పంచెకట్టు, వస్త్రాంకరణ వేడుకలు

ముఖ్య అతిథులుగా

ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ (సాప్) డైరెక్టర్

కొవ్వాసు జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులు

పోలవరం మీ వార్త అక్టోబర్ 4 కొయ్యలగూడెం మండలంలోని బయ్యన్నగూడెం లక్ష్మీ విరాన్న కళ్యాణ మండపంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పాటి వెంకటరావు--విజయకుమారి దంపతుల కుమారుడు, కుమార్తె చి. తారక రామారావు, చి. లక్ష్మీ ప్రసన్న పంచెకట్టు, వస్త్రాంకరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ (సాప్) డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి, విజయ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చి. తారక రామారావు, చి. లక్ష్మీ ప్రసన్నలను వారు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిన్నబాబు, బుజ్జి దొర, శ్రీను దొర, యరమల్ల రాజు, నరేష్ చౌదరి పాల్గొన్నారు. అలాగే జల్లేపల్లి వెంకట చిరంజీవి, సిద్దె రామారావు తదితరులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలవరం సీహెచ్‌సీలో ఉచిత వైద్య శిబిరం

పోలవరం మీ వార్త అక్టోబర్ 4సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా పోలవరం సీహెచ్‌సీలో ఈ నెల 6న మంగళవారం ఉదయం 8.45 గంటల నుంచి భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. గ్రామీణ, గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, ప్రత్యేక వైద్యుల సలహాలు, ఆరోగ్య పరీక్షలు, చికిత్స అందించనున్నారు. సాధారణ వైద్యం, ఎముకలు-కీళ్ల వ్యాధులు, చెవి-ముక్కు-గొంతు, కంటి, మానసిక, దంత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. చిన్నారులు, నవజాత శిశువులు, మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. ప్రసూతి, స్త్రీ వైద్యం, సాధారణ శస్త్రచికిత్స, మత్తు వైద్యం తదితర విభాగాల్లో నిపుణుల సేవలు లభించనున్నాయి. అసంక్రమిత వ్యాధులైన మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధులకు పరీక్షలు, చికిత్స అందించనున్నారు. పోలవరం, పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు కోరారు. సీహెచ్‌సీ పోలవరం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గుణశేఖర్ పర్యవేక్షణలో శిబిరం నిర్వహించనున్నారు.

మల్లవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన విద్యా కమిటీ కి దుశ్శాలువతో సత్కారం

గూడూరు అక్టోబర్ 4(మీ వార్త ప్రతినిధి) గూడూరు మండలం మల్లవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన విద్యా కమిటీ (ఎస్ ఎమ్ సి) ఛైర్మన్, సభ్యులతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి ఏ సి ఎస్) కమిటీ సభ్యులను మల్లవోలు గ్రామానికి చెందిన కూటమి నాయకులు ఆదివారం అభినందించి, దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ... విద్యా రంగానికి, గ్రామీణ రైతాంగ అభివృద్ధికి నూతన కమిటీలు పట్టుదలతో కృషి చేయాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందేలా విద్యా కమిటీ నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. అలాగే రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులను వేళకు అందిస్తూ పి ఏ సి ఎస్ కమిటీ గ్రామీణ ఆర్థిక పురోగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సన్మానం పొందిన విద్యా కమిటీ మరియు పి ఏ సి ఎస్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను మల్లవోలు గ్రామ సమగ్ర అభివృద్ధికి, పాఠశాల పురోగతికి, రైతుల సంక్షేమానికి నిబద్ధతతో నిర్వహిస్తామని తెలిపారు. తమను గౌరవించి సన్మానించిన కూటమి నాయకులకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

లక్ష్మీపురం సీఎస్ఐ చర్చిలో ముగిసిన మహిళా వారోత్సవాలు

భక్తిశ్రద్ధలతో ముగింపు ప్రార్థనలు.. ఆధ్యాత్మిక సందేశాలు

ఆకట్టుకున్న మహిళలు, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

ఎటపాక, అక్టోబర్ 4 మీ వార్త ప్రతినిధి: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గల సీఎస్ఐ చర్చిలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. సెప్టెంబర్ 29న ప్రారంభమైన ఈ వేడుకల ముగింపు సభను చర్చి పాస్టర్లు శ్రీకాంత్, అలోక్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వారం రోజులపాటు స్థానిక మహిళలు నిత్యం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని కుటుంబ శ్రేయస్సు, గ్రామంలో శాంతిసౌభాగ్యాలు, సమాజ పురోగతిని కాంక్షిస్తూ దైవ సన్నిధిలో వేడుకున్నారు. ఆదివారం జరిగిన ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన స్తుతి ఆరాధనలు, ఆధ్యాత్మిక సందేశాలు విశ్వాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళలు, యువత, చిన్నారులు ఆలపించిన గ్రూప్ సాంగ్స్, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. మహిళల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, ఐక్యతను, సేవాభావాన్ని పెంపొందించేందుకే ఈ వారోత్సవాలు దోహదపడ్డాయని తెలిపారు. మహిళలు పరస్పరం సహకరించుకుంటూ కుటుంబాలను, సమాజాన్ని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రార్థనల అనంతరం హాజరైన భక్తులకు సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో లక్ష్మీపురంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, మహిళలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చింతూరు డివిజన్ కేంద్రంలో సివిల్, క్రిమినల్ న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలి

జిల్లా సెషన్స్ కోర్టు, జేఎఫ్‌సీఎం, సబ్ జైలును తక్షణమే మంజూరు చేయాలి

విలీన మండలాల ప్రజలకు న్యాయసేవలు చేరువ చేయాలి

ప్రభుత్వం స్పందించకపోతే అఖిలపక్షంతో ఉద్యమం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న

ఎటపాక, అక్టోబర్ 4 మీ వార్త ప్రతినిధి: రాష్ట్ర విభజన జరిగి ఏళ్లు గడుస్తున్నా విలీన మండలాల ప్రజలకు న్యాయస్థానాలను అందుబాటులోకి తీసుకురాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎటపాక మండల అధ్యక్షుడు నక్క వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చింతూరు డివిజన్ కేంద్రంగా తక్షణమే సివిల్, క్రిమినల్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం రాష్ట్రంలో విలీనమైన ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు మండలాలకు ఇప్పటివరకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని ప్రజలు చిన్నపాటి కేసుల విచారణ కోసం, న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కోర్టులకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీనివల్ల నిరుపేద ఆదివాసీ, గిరిజనేతర ప్రజలకు తీవ్ర వ్యయప్రయాసలతో పాటు సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విలీన మండలాల ప్రజల చిరకాల న్యాయ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలంటే చింతూరు డివిజన్ కేంద్రంగా జిల్లా అదనపు సెషన్స్ కోర్టు, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, సబ్ జైలుతో పాటు సివిల్ వివాదాల సత్వర పరిష్కారానికి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కోర్టును తక్షణమే మంజూరు చేయాలని స్పష్టం చేశారు. చింతూరు కేంద్రంగా కోర్టులు ఏర్పడితేనే స్థానిక ప్రజలకు న్యాయం చేరువవుతుందని పేర్కొన్నారు. ఈ న్యాయమైన డిమాండ్‌పై కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విలీన మండలాల్లోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, న్యాయవాద సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని వెంకన్న హెచ్చరించారు.

శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో అమ్మవారికి పాలపొంగళ్ళు

గుడివాడ అక్టోబర్ 4(మీ వార్త ప్రతినిధి) కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది:04.10.2026 ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 15,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ వడ్లమూడి రవీంద్ర బాబు, శ్రీ కళ్ళేపల్లి సుగుణ శేఖర్ గారు, ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్సై శ్రీ కొండపల్లి సురేష్ మరియు వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు.అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న కారుమంచి

మొవ్వ,అక్టోబర్ 4 (మీ వార్త ప్రతినిధి) రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆవిష్కరణ కార్యక్రమం మొవ్వ సెంటర్ లో దళిత నాయకులు, అంబేద్కర్ వాదులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పిల్లలలో ఆధ్యాత్మిక భావనలు పెరగాలి

వీరవాసరంలో సంస్కృతి పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం ; అక్టోబర్ 4 మీ వార్త జిల్లా ప్రతినిధి. కొల్లా భాస్కరమ్మ, శ్రీవీరరాఘవులు మెమోరియల్ ట్రస్ట్ వీరవాసరం వారి ఆధ్వర్యంలో రామాలయం లోని కళ్యాణ మండపంలో సంస్కృతి పాఠశాలను ఆదివారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. దౌర్భాల ప్రభాకర శర్మ ఆధ్వర్యంలో సంస్కృతి పాఠశాల మొదటిరోజు తరగతుల్లో భాగంగా సూర్యునికి సంబంధించిన మంత్రాలు మరియు భగవద్గీత శ్లోకాల ఉపపోద్ఘాతాన్ని (పరిచయాన్ని) విద్యార్థులకు వివరంగా అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పిల్లలలో ఆధ్యాత్మిక భావనలు నైతిక విలువలు పెంపొందించడానికి ఈ సంస్కృతి పాఠశాల ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో చందు మురళి కృష్ణ, ట్రస్ట్ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, మద్దాల గోవిందమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకుల కుటుంబ సభ్యులు కొల్లా వెంకట రామకృష్ణ, మూడు ఆలయాల చైర్మన్లు కుక్కల వెంకట సత్యనారాయణ, మేడిశెట్టి వెంకట కృష్ణారావు, మద్దాల, రామకృష్ణ, ట్రస్ట్ సభ్యులు ఆకుల మౌనిక, కొండ్రెడ్డి నారాయణ్ గిరీష్ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన.. సమస్యల పరిష్కారానికి భరోసాగా 'ఇంటింటికీ మీ నాయకర్'

నరసాపురం అక్టోబర్ 4 మీ వార్త జిల్లా ప్రతినిధి. నరసాపురం పట్టణంలోని 23,19 వ వార్డులో 'ఇంటింటికీ మీ నాయకర్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్, పర్యటించారు.గడపగడపకూ వెళ్లి స్థానిక ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ.. ప్రజల వినతులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.

యాంకర్,ఔత్సాహిక నటి శాంతికి ఘన నివాళి

మచిలీపట్నం అక్టోబర్ 4 (మీ వార్త ప్రతినిధి) ప్రముఖ యాంకర్ ఔత్సాహిక నటి పిల్లారిశెట్టి శాంతి పేరిట ప్రతి ఏడాది సెప్టెంబర్ 24న కళా రంగంలో ప్రతిభ కలిగిన ఒకరిని ఎంపిక చేసి 'శాంతి కళా పురస్కారం' అందజేయాలని నిర్ణయించినట్లు భావతరంగిణి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు భవిష్య చెప్పారు ఆ సమస్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక వివేకానంద మందిరంలో నటి శాంతి సంతాప సభ నిర్వహించారు. శాంతి సాంస్కృతిక సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు తన మరణానంతరం తన దేహాన్ని వైద్య కళాశాలకు దానం చేయాలని ముందుగా చెప్పటం ఆమె మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అని పలువురు వ్యాఖ్యానించారు దాదాపు చనిపోయే వరకు నాటకాల్లో నటించడం గొప్ప విశేషం అన్నారు సెప్టెంబర్ నెలలో మరణించిన ఆమె ఆగస్టు నెలలో కూడా ఉత్సాహంగా నాటకంలో నటించారని గుర్తు చేసుకున్నారు. ఇటీవల కాలంలో "అభినయ' నాటకంలో (80 ఏళ్ల వృద్ధురాలిగా 50 ఏళ్ల తల్లిగా 25 ఏళ్ల యువతిగా) త్రిపాత్రాభినయం అద్భుతంగా అభినయించి ప్రశంసలందుకున్నారని పలువురు వక్తలు కొనియాడారు కార్యక్రమంలో గుత్తికొండ సుబ్బారావు, లంకిశెట్టి బాలాజీ, టీ పెద్దిరాజు, డాక్టర్ ధన్వంతరి ఆచార్య,మేడిశెట్టి యోగేశ్వరరావు, దత్తాత్రేయ శర్మ, రావినూతల సత్యనారాయణ ,అద్దేపల్లి ప్రసాద్ ,ఈశ్వరరావు మాస్టారు ,వై శ్రీరామ్, శాంతి భర్త దిలీప్, కే ఉమా, సింగరాజు కళ్యాణి ,విజయలక్ష్మి, గుడిపూడి రాధికా రాణి, ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు

మాతృమూర్తి' ఆదిలక్ష్మికి ఘన నివాళి

బీసీఎం 9 న్యూస్ అధినేత కార్తీక్ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రగాఢ సానుభూతి

దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి అంజలి ఘటించిన ముఖ్య నేతలు

ఎటపాక, అక్టోబర్ 4 మీ వార్త ప్రతినిధి: భద్రాచలం సిటీ కేబుల్, జియో డిస్ట్రిబ్యూటర్ మరియు బీసీఎం 9 న్యూస్ అధినేత రామిశెట్టి కార్తీక్ మాతృమూర్తి రామిశెట్టి ఆదిలక్ష్మి దశదిన కార్యక్రమం ఆదివారం భద్రాచలంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు రామిశెట్టి కార్తీక్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆదిలక్ష్మి మృతి కుటుంబానికే కాకుండా అందరికీ తీరని లోటని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), ఎటపాక మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, యువజన విభాగం నాయకులు తోట శశి కుమార్, ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షుడు కురినాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించండి ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతి.

జీలుగుమిల్లి మీ వార్త అక్టోబర్ 04 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు వారికి వినతిపత్రం అందజేశారు.ఆంధ్రప్రదేశ్ ఫీల్డ్ అసిస్టెంట్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్లు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాలరాజు ను కలిసి తమ సమస్యలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం తమకు ఇస్తున్న రూ.5,745 వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక న్యాయం జరుగుతుందని ఆశించామని, కానీ గత రెండేళ్లుగా అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని వాపోయారు.కనీస వేతనం రూ.26,000 వెంటనే అమలు చేయాలిని జూన్ నెల పెండింగ్ జీతం విడుదల చేయాలన్నారు.85 పనిదినాల తర్వాత డిమాండ్ తీసుకోవడం ఆపాలని,3 ఏళ్లు పూర్తి చేసిన వారందరికీ టీ ఎఫ్ టీ ఇవ్వాలని మ్యాన్ డేస్ (7500) విధానం రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.అక్రమ తొలగింపులు ఆపి ఉద్యోగ భద్రత కల్పించాలని,విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన వారికి పదోన్నతులు, క్యాష్ లెస్ హెల్త్ కార్డులు,ఎన్ ఏం ఎం ఎస్ యాప్ కోసం కొత్త మొబైల్స్ ఇవ్వాలిని వారు ఎమ్మెల్యే బాలరాజు కు సమస్యలు తెలుపుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సానుకూలంగా స్పందించారు. మీ సమస్యలను ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు పి రమేష్, ఎస్ కృష్ణ, టీ నాగు, జీ రమేష్, సూర్యచంద్రరావు,టి సురేష్ బాబు, టి రామమూర్తి, కిషోర్, రామకృష్ణ, ఉదయ్, శివప్రసాద్, మంగరాజు, సుజాత, చెల్లారావు,చక్రవర్తి,కే రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టీడీపీ నాయకుడు వార సత్యనారాయణ (రెడ్డి)ను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ కాశీ అన్నపూర్ణ

అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 4 పి.గన్నవరం నియోజకవర్గం,అయినవిల్లి మండలం తొత్తరమూడి కె.పెదలంకకు చెందిన జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వార సత్యనారాయణ(రెడ్డి)తీవ్ర అనారోగ్యంతో అమలాపురంలోని కోనసీమ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆయనను అయినవిల్లి మండల మాజీ జడ్పీటీసీ సభ్యురాలు శ్రీమతి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.అనంతరం ఆసుపత్రి అధినేత డాక్టర్ కారం రవితేజను కలిసి సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి,అందుతున్న వైద్య చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కాశీ అన్నపూర్ణ ఆకాంక్షించారు.

కీ.షే.యర్రంశెట్టి సుబ్బారావు గారి సంతాప సభ కార్యక్రమంలోశ్రద్ధాంజలి

ఇంచార్జి శ్రీ ఉప్పాల రాము

గూడూరు అక్టోబర్ 4 (మీ వార్త ప్రతినిధి) గూడూరు మండలం ముక్కొల్లు గ్రామ వాస్తవ్యులు యర్రంశెట్టి సుబ్బారావు ఇటీవల మరణించగా వారి సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఉప్పాల రాము ,ఈ కార్యక్రమంలో గూడూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

జోగాంబ ఆశ్రమంలో వీహెచ్‌పీ కృష్ణా జిల్లా సమావేశం

సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయి కార్యక్రమాల విస్తరణపై విస్తృత చర్చ

మచిలీపట్నం, అక్టోబర్ 4: (మీ వార్త ప్రతినిధి) కొజ్జిలిపేటలోని జోగాంబ ఆశ్రమంలో విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) కృష్ణా జిల్లా సమావేశం ఆదివారం నిర్వహించారు. జిల్లా స్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేయడం, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచడం, గ్రామస్థాయి వరకు సంస్థ కార్యక్రమాలను విస్తరించడం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధార్మిక, సామాజిక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. మరిన్ని గ్రామాలు, మండలాల్లో కార్యకర్తలను చైతన్యపరచి సంస్థ కార్యకలాపాలను విస్తృతం చేయడం, స్థానికంగా ఉన్న ధార్మిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.హిందూ సమాజంలో ఐక్యత, ధార్మిక చైతన్యం పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, దేవాలయాలు మరియు ధార్మిక క్షేత్రాలతో మరింత సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు. గ్రామాల్లో సత్సంగాలు, భజనలు, ధార్మిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ద్వారా ప్రజలతో సంస్థకు మరింత అనుబంధం ఏర్పడేలా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.అలాగే జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న కార్యకర్తల మధ్య నిరంతర సమన్వయం ఉండేలా సమావేశాలు నిర్వహించడం, కొత్త కార్యకర్తలను సంస్థలోకి తీసుకురావడం, యువత మరియు మహిళలను వివిధ ధార్మిక, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది.క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా కార్యకర్తలు పనిచేయాలని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సంస్థను కేవలం కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, సమాజంతో నిరంతర సంబంధం కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని నాయకులు గుర్తించారు. సమావేశంలో శ్రీ పీవీఎస్ నాయుడు, శ్రీ సుబ్బరాజు, శ్రీమతి సునీత, శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీ శ్రీకాంత్, శ్రీ వర్రె రాజశేఖర్, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం తదితర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో సంస్థాగత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.

స్వచ్ఛ అమలాపురం విజయవంతానికి అందరూ సహకరించాలి

అక్టోబర్ 10న కిమ్స్ ఆధ్వర్యంలో భారీ స్వచ్ఛత కార్యక్రమం

అమలాపురం,మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 4 పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి నిర్వహిస్తున్న 'స్వచ్ఛ అమలాపురం' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని కిమ్స్ వైద్య కళాశాల ఫౌండర్ చైర్మన్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ కులపతి కె.వి.వి. సత్యనారాయణరాజు (చైతన్యరాజు) పిలుపునిచ్చారు. అక్టోబర్ 10న ఉదయం 7 గంటలకు కిమ్స్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమంపై ఆదివారం కిమ్స్ లెక్చర్ గ్యాలరీలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైతన్యరాజు మాట్లాడుతూ సుమారు 3,600 మంది విద్యార్థులు, సిబ్బంది 36 బస్సుల్లో అమలాపురం లోని వివిధ వార్డులకు చేరుకుని స్వచ్ఛత కార్యక్రమం చేపడతారని తెలిపారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగితో పాటు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. పరిశుభ్రతను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. 'నేటి పరిశుభ్రతే రేపటి ఆరోగ్యం' అనే సందేశంతో త్వరలో కామనగరువు పంచాయతీ, ముమ్మిడివరం నగర పంచాయతీలోనూ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, స్వచ్ఛ అమలాపురాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు అందరూ భాగస్వాములు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, మోకా వెంకట సుబ్బారావు, కోనసీమ జేఏసీ అధ్యక్షుడు బండారు రామ్మోహనరావు, డా.కె.నాగమానస, జర్నలిస్ట్ మండేల బాబి, వాకర్స్ డిప్యూటీ గవర్నర్ బోనం సత్తిబాబు, జనసేన నాయకుడు లింగోలు పండుబాబు, డా. గోలకోట రంగారావు, మాజీ ఎమ్మెల్యేలు చిల్లా జగదీశ్వరి, సుధా చిన్నా, తేతల సత్యనారాయణరెడ్డి, కిమ్స్ మెడికల్ కళాశాల డీన్ ఆనంద్ ఆచార్య, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 34% రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

చట్టపరమైన అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గేది లేదు

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 04 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని, చట్టపరమైన అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో, న్యాయపరమైన మార్గాల్లో మరోసారి ప్రయత్నించి బీసీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు వైఎస్సార్సీపీ కోర్టుల్లో కేసులు వేస్తూ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. వైఎస్సార్సీపీ కపట రాజకీయాలను ప్రజలు గుర్తించాలని కోరారు. న్యాయస్థానంలో తీర్పు అనుకూలంగా వచ్చినా, రాకపోయినా బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు కట్టుబడి స్థానిక ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకట్రావు, పరిమి రవికుమార్, పట్నాల రాంపండు, గొర్రెల శ్రీధర్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, సబ్నివిస్ కృష్ణమోహన్, పద్మనాభుని మురళి, గురుజు సూరిబాబు,ఎస్ కే.బాజీ, ముత్యాల శ్రీనివాస్, దాట్ల జగన్నాథరాజు, శనగన శ్రీనివాస్ గౌడ్,దాసరి కృష్ణవేణి, కాకర్ల సుభద్ర, ముప్పిడి రమేష్, వీర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ చేసిన వడ్డి రఘురాం

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 04 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం పట్టణంలోని 31వ వార్డులో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డుల (ఐడీ కార్డులు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు చేతుల మీదుగా కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్తకు పార్టీ పరంగా గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్డులను అందజేస్తున్నామన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు పార్టీ తరఫున రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.కూటమి పార్టీలు కార్యకర్తల నుండి రూ.300 వసూలు చేసి ఇన్సూరెన్స్ ఇస్తుంటే, వైఎస్సార్సీపీ ఉచితంగా అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇంఛార్జులు, వివిధ హోదాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

9వ వార్డులో ఘనంగా అన్న సమారాధన

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 4 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం 9 వ వార్డు కాగితం వారి వీధిలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి చవితి మహోత్సవ సంబరాల్లో భాగంగా ఈరోజు ఆదివారం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి ఉత్సవాలు 11 రోజులు పాటు పూజలందుకున్న వినాయకుని యొక్క నిమజ్జనం అనంతర అన్న సమారాధన వైభవోపేతంగా నిర్వహించారు. ఆరుగొల్లు ముత్యాల వరప్రసాద్, అడ్డాల ప్రసాద్, యాళ్ల పోతురాజు, బాడీలంక శేషగిరి, గుమ్మడి సత్యనారాయణ, కాగితం వారి వీధి యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో సుమారు 3000 మంది అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

జస్టిస్ పున్నయ్య కమిషన్ ఇచ్చిన వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయ్యాలి-- దళిత చైతన్య వేదికలి

రాజోలు అక్టోబర్ 4 (మీ వార్త విలేఖరి) ఎస్సీ ఎస్టీ వర్గాలపై దాడులు నివారించేందుకు జస్టిన్ పున్నయ్య కమీషన్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ ను, ప్రభుత్వం ఇచ్చిన ప్రొసీడింగ్స్ ను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు అమలు చేయ్యాలని దళిత చైతన్య వేదిక నాయకులు అన్నారు. ఈ మేరకు ఆదివారం డాక్టర్ బీర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలం తాటిపాక గ్రామంలోని అంబేద్కర్ నగర్,ఈదరాడ కాల్వగట్టు ప్రాంతాలలో దళిత చైతన్య వేదిక నాయకులు ఇంటింటా అంబేద్కర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ప్రతీ ఇంటికి తిరుగుతూ అంబేద్కర్ జీవిత విశేషాలు బుక్ లెట్ల ను అందిస్తూ, అంబేద్కర్ ముఖ చిత్రంతోనున్న స్టిక్కర్లను ఇంటి గుమ్మాలకు అతికించారు. అనంతరం వారు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ ప్రొసీడింగ్స్ ను క్షేత్రస్థాయిలో అమలు చేయ్యడంలో సంబంధిత అధికారులు చూపిస్తున్న అలసత్వం వల్లనే ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో 27 మంది దళితులపై దాడులు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయ్యాలన్నారు. దాడులు అడ్డుకునేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా సమైక్య ఉద్యమానికి దళితులు సిద్ధం కావాలని దళిత చైతన్య వేదిక నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, విసికే పార్టీ రాష్ట్ర నాయకులు బొంతు రమణ, వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు లిఖితపూడి బుజ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డపల్లి ప్రసాద్, వేదిక మండల అధ్యక్షులు మందపాటి మధు,ఉల్లంపర్తి దర్శనం, గోగి మోహన్, మెడబల శేఖర్, చుట్టుగుళ్ళ మల్లేశ్వరరావు, కారుపల్లి గోపాలన?

స్వచ్ఛ భారత్ లో పెంటపాడు ఆదర్శం

పెంటపాడు అక్టోబర్ 4 (మీ వార్త ప్రతినిధి) ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను బిజెపి నేతృత్వంలో పెంటపాడులో 13 వారాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ఆదివారం స్వచ్ఛభారత్ లో భాగంగా పెంటపాడు బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి నాగ సత్యనారాయణ (శేషు) ఆధ్వర్యంలో కోనేరు చెరువుగట్టుపై గుబురుగా పెరిగిన పిచ్చ మొక్కలను తొలగించి, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిటిసి సభ్యుడు కిలపర్తి వెంకట్రావు, ఏఎంసి డైరెక్టర్ నల్లమిల్లి గోపిరెడ్డి, జనసేన నాయకులు తాడేపల్లి ఈశ్వరరావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టడంలో పెంటపాడు పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమం ఒక్క గ్రామానికే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలో నిర్వహిస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి రామకృష్ణారెడ్డి, పిన్నింటి రామకృష్ణ, కిల్లాడ చంద్రకళ, కోలా రామకృష్ణ, మట్టా అప్పారావు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారికి తోపుడు బండి అందజేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 04 (మీ వార్త ప్రతినిధి) పెంటపాడు మండలానికి చెందిన స్థానిక చిరు వ్యాపారికి జీవనోపాధికి ఉపయోగపడేలా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ఉ ప్రభుత్వ విప్ శ్రీ బోలిశెట్టి శ్రీనివాస్ గారు తోపుడు బండిని అందజేశారు.బొలిశెట్టి హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా చిరు వ్యాపారులకు, స్వయం ఉపాధి పొందుతున్న వారికి సహాయాన్ని అందిస్తూ వారి జీవనోపాధికి తోడ్పాటు అందిస్తున్నారు. స్వయం ఉపాధికి ప్రోత్సాహం – ప్రజల జీవనోపాధికి సహకారం అనే నినాదంతో ఈ సేవా కార్యక్రమం కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

బిజినెస్

ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ మధ్య తేడా ఏంటి?

రిజిస్ట్రేషన్

మీరు ఏదైనా స్థిరాస్తి కొన్నప్పుడు ప్రభుత్వం వద్ద నమోదు ద్వారా చట్టబద్ధంగా దాని యాజమాన్య హక్కుల్ని బదిలీ చేసుకోవడం అవసరం. కేవలం కొన్నదేగాక, మీకు వారసత్వంగా వచ్చినా, బహుమతి రూపం లో అందినా, వీలునామా ద్వారా సంక్రమించినా ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ప్రాపర్టీ యజమాని బదిలీ చేస్తే తప్ప.. మీరు సదరు ఆస్తికి యజమాని కాలేరుమరి. ఇక ఆస్తి విలువ రూ.100 దాటితే భారతీయ రిజిస్ట్రేషన్ చట్టం–1908లోని సెక్షన్ 17 కింద ఆ ఆస్తిని రిజిస్టర్ చేయించాల్సిందే. సేల్ డీడ్, వీలునామా, గిఫ్ట్ డీడ్ తదితర యాజమాన్య ధ్రువీకరణ పత్రాలతోపాటు ఆధార్ ఇతర గుర్తింపు పత్రాలు ఇందుకు అవసరమవుతాయి. స్థిరాస్తి ఎక్కడ ఉన్నదో ఆ పరిధిలోని సబ్–రిజిస్ట్రార్ ఆఫీస్‌లో సాక్షుల సమక్షంలో కొన్నవారు, అమ్మినవారు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. అయితే పేర్కొన్న రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీలను చెల్లించాల్సి ఉంటుంది.

మ్యూటేషన్

ప్రభుత్వ భూ రెవిన్యూ రికార్డుల్లో ఆస్తి యజమాని పేరును మార్చడమే మ్యూటేషన్ ప్రక్రియ. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ పూర్తయ్యాకే మ్యూటేషన్‌కు వీలుంటుంది. సంబంధిత పత్రాలను సమర్పించి, మ్యూటేషన్ ఫీజు చెల్లిస్తే స్థానిక మున్సిపల్ కార్యాలయాల్లో పని జరుగుతుంది. ఆస్తి పన్ను, నీరు, విద్యుత్తు, గ్యాస్ కనెక్షన్ల కోసం కూడా ఇది తప్పనిసరి.

తర్వాత రోజుల్లో కొన్న ఆస్తిని తిరిగి అమ్ముకోవాలన్నా ఈ మ్యూటేషన్ ముఖ్యం. పైగా ఈ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌లు ఆస్తుల తగాదాలనూ నివారించగలవు.

ఐఏఎఫ్ కాంట్రాక్టు లభిస్తే.. భారత్‌లో విమానాల తయారీ!

వాషింగ్టన్/దిల్లీ: భారత వాయుసేన (ఐఏఎఫ్) కోసం మధ్య తరహా రవాణా విమానాల సరఫరా కాంట్రాక్ట్ కనుక తమకు లభిస్తే, భారత్‌లో తమ ఉత్పత్తి సామర్థ్యాలను మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని అమెరికా దిగ్గజ సంస్థ లాక్‌హీడ్ మార్టిన్ సీనియర్ అధికారి వెల్లడించారు. 60 మధ్య తరహా రవాణా విమానాలు కొనుగోలు చేసేందుకు 10.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.లక్ష కోట్ల) అంచనా వ్యయంతో, మనదేశం ఆగస్టులో టెండర్ జారీ చేసింది. ఈ కాంట్రాక్ట్ కోసం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్), మహీంద్రా గ్రూప్, అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), రిలయన్స్ డిఫెన్స్ సంస్థలు పోటీలో ఉన్నాయి. ఈ భారతీయ సంస్థలు అంతర్జాతీయ విమాన తయారీ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుని, ఈ ప్రాజెక్టు బిడ్డింగ్‌లో పాల్గొంటున్నాయి.

హైదరాబాద్‌లో ఇప్పటికే

లాక్‌హీడ్ మార్టిన్‌కు టీఏఎస్ఎల్‌తో దీర్ఘకాలంగా భాగస్వామ్యం ఉంది. హైదరాబాద్–వడోదరలో టాటాతో కలిసి సంయుక్తంగా నెలకొల్పిన టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్) ప్లాంట్లున్నాయి. సీ–130జే విమానాలకు వివిధ విడిభాగాలు, వెనుక భాగంలోని నిర్మాణాలను తయారు చేస్తున్నట్లు లాక్‌హీడ్ మార్టిన్ గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ – స్ట్రాటజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాన్ టెన్నీ తెలిపారు. కొత్త ఆర్డర్ లభిస్తే ఈ సామర్థ్యాన్ని మరింత విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. విమానాల తయారీతో పాటు ఇతర కార్యకలాపాలు కూడా భారత్‌లోనే జరిగేలా చూస్తామన్నారు. లాక్‌హీడ్ మార్టిన్ ప్రతిపాదన ప్రకారం మొత్తం 60 విమానాల్లో 12 విమానాలను పూర్తిగా సిద్ధం చేసిన స్థితిలో భారత్‌కు అందిస్తారు. మిగిలిన 48 విమానాలను భారత్‌లోనే తయారు చేస్తామని కంపెనీ ప్రతిపాదించింది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఇప్పటికే వినియోగిస్తున్న 12 సీ–130జే విమానాలను కూడా అధునాతన కాన్ఫిగరేషన్‌కు అప్‌గ్రేడ్ చేస్తామనీ లాక్‌హీడ్ మార్టిన్ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన అమలైతే, ఐఏఎఫ్ వద్ద ఒకే రకమైన అధునాతన కాన్ఫిగరేషన్ కలిగిన మొత్తం 72 విమానాలుంటాయి. ప్రస్తుతం ఐఏఎఫ్ వినియోగిస్తున్న సీ–130జే విమానాలు ఇప్పటివరకు 58,000కు పైగా విమాన ప్రయాణ గంటలను పూర్తి చేశాయి. లద్దాఖ్‌లోని అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో ఇవి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. నేపాల్‌లో వరదల సమయంలో సహాయక చర్యలు, 2023లో సూడాన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించే ఆపరేషన్ వంటి కీలక మిషన్లలో ఈ విమానాలను ఉపయోగించారు.

ఈఎంఐలు భారం కానున్నాయా? ఆర్‌బీఐ వడ్డీ రేట్లు పెంచే ఛాన్స్

ముంబయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలకమైన రెపోరేటును పెంచే అవకాశం ఉంది. అక్టోబర్ నెల ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోరేటును 0.25 శాతం మేర పెంచుతూ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు, బ్యాంకర్లు అభిప్రాయపడుతున్నారు. పశ్చిమాసియాలో అనిశ్చిత పరిస్థితుల కారణంగా నెలకొన్న ద్రవ్యోల్బణ భయాలకు తోడు, ఇతర కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లు సవరిస్తుండడమే ఇందుక్కారణమని పేర్కొంటున్నారు. ఒకవేళ విశ్లేషకులు ఊహించినట్లే ఆర్‌బీఐ వడ్డీ రేట్లు సవరిస్తే.. రెపోరేటుతో ముడిపడి ఉన్న గృహ, వాహన రుణాలు ప్రియం కానున్నాయి. ఆ మేర నెలవారీ చెల్లించే ఈఎంఐలు భారం కానున్నాయి. 2023 ఫిబ్రవరిలో చివరిసారిగా ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచింది. దీంతో అప్పట్లో రెపోరేటు 6.50 శాతానికి చేరింది. ఆపై 2023–24లో స్థిరంగా కొనసాగించింది. 2025లో వరుసగా వడ్డీ రేట్లు తగ్గించిన ఆర్‌బీఐ.. పశ్చిమాసియా పరిస్థితుల నేపథ్యంలో స్థిరంగా కొనసాగిస్తోంది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా ఉంది. అక్టోబర్ నెలకు సంబంధించిన ఎంపీసీ భేటీలో రెపోరేటుపై నిర్ణయం తీసుకోనుంది. బుధవారం నిర్ణయం వెలువడనుంది.

పాత ప్రీమియం కార్లను కొనేద్దాం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులతో సమానంగా ఆర్‌బీఐ కూడా వడ్డీ రేట్లు సవరించవచ్చని పలువురు ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వృద్ధి ఊపందుకోవడం వంటివి ఇందుకు కారణాలని చెబుతున్నారు. ముఖ్యంగా పశ్చిమాసియాలో మరోసారరి ఉద్రిక్తతలు తలెత్తడం వల్ల ఇంధనం, కమొడిటీ ధరలు పెరుగుతున్నాయని, దీనివల్ల మరోసారి రెపోరేటు పెంచొచ్చని అభిప్రాయపడుతున్నారు. పీటీఐ నిర్వహించిన పోల్‌లో మెజారిటీ ఆర్థిక నిపుణులు ఇదే తరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. అయితే, మరోసారి స్టేటస్ కో కొనసాగించే

అవకాశమూ లేకపోలేదని మరో ఆర్థికవేత్త అభిప్రాయపడ్డారు. డిమాండ్ ఆధారిత ద్రవ్యోల్బణం ఇంకా ఊపందుకోని కారణంగా మరికొంతకాలం వేచి చూసే ధోరణిని ఆర్‌బీఐ అవలంబించొచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఖతార్‌లో కలుద్దాం..

అట్టహాసంగా ముగిసిన ఆసియా గేమ్స్

నగోయా (జపాన్) : రెండు వారాల పాటు వేలాది మంది ఆసియా క్రీడాకారుల హోరాహోరీ పోరాటాలకు వేదికగా నిలిచిన 20వ ఆసియా గేమ్స్‌కు తెరపడింది. నగోయాలోని మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం 90 నిమిషాల పాటు సాగిన ముగింపు వేడుకలు కనువిందు చేశాయి. ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) అధ్యక్షుడు షేక్ జోఆన్ బిన్ హమద్ అల్ థానీ క్రీడలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఓసీఏ పతాకాన్ని 2030 ఎడిషన్‌కు ఆతిథ్యం ఇచ్చే ఖతార్‌లోని దోహా నగర ప్రతినిధులకు అధికారికంగా అందజేశారు. ఖతార్ హైజంప్ దిగ్గజం ముతాజ్ బార్షిమ్ నుంచి ఈక్వెస్ట్రియన్ రైడర్ జాసిమ్ అల్ కువారీ ఆసియాడ్ పతాకాన్ని స్వీకరించాడు. ముగింపు వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన అథ్లెట్ల పరేడ్‌లో భారత ట్రాప్ షూటర్ నీరూ ధండా త్రివర్ణ పతాకాన్ని చేతిలో పట్టుకుని ముందు నడిచింది. తెలుపు, నీలం రంగు దుస్తులు ధరించిన సుమారు 30 మంది భారత అథ్లెట్లు, అధికారులు ఈ మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్నారు. 'వన్ ఆసియా' అనే ఇతివృత్తంతో రూపొందించిన వేదికపై జపాన్ సాంప్రదాయ 'బొన్–ఒడోరి' నృత్యాలు, 'మత్సుకెన్ సాంబా2' ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఆరంభ లోపాలను దాటి

ఈసారి ఆసియా క్రీడల నిర్వహణలో జపాన్ భిన్నమైన వ్యూహాన్ని అనుసరించింది. భారీ ఖర్చులతో ప్రత్యేకంగా అథ్లెట్స్ విలేజ్‌లు, కొత్త స్టేడియంలు నిర్మించకుండా.. అందుబాటులో ఉన్న వేదికలు, తాత్కాలిక నిర్మాణాలతో తక్కువ ఖర్చుతో క్రీడలను నిర్వహించింది. ఆరంభంలో హోటల్ వసతి సమస్యలు, రవాణా ఆలస్యం, అక్రిడిటేషన్ గందరగోళం ఎదురైనప్పటికీ.. నిర్వాహకులు త్వరగానే లోపాలను సరిదిద్ది పోటీలను విజయవంతంగా ముగించారు. 45 దేశాల నుంచి దాదాపు 11 వేల మంది అథ్లెట్లు పాల్గొన్న పోటీల్లో 54 ప్రపంచ రికార్డులు, 89 ఆసియా రికార్డులు బ్రేక్ అవడంతో ఈ ఆసియాడ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది.

డివిలియర్స్ విధ్వంసం.. విండీస్‌పై సౌతాఫ్రికా భారీ స్కోరు

వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) 2026 టోర్నీలో భాగంగా వెస్టిండీస్ చాంపియన్స్‌తో జరుగుతున్న టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా చాంపియన్స్ భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ ఏబీ డివిలియర్స్ (39 బంతుల్లో 70; 4 ఫోర్లు, 5 సిక్సర్లు), ఓపెనర్ రిచర్డ్ లెవీ (39 బంతుల్లో 87; 5 ఫోర్లు, 8 సిక్సర్లు) భారీ అర్ధశతకాలతో విధ్వంసం సృష్టించారు. వీరిద్దరి బీభత్సం ధాటికి సౌతాఫ్రికా చాంపియన్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. చివర్లో సారెల్ ఎర్వీ (23) ధాటిగా ఆడాడు. వెస్టిండీస్ చాంపియన్స్ బౌలర్లలో దేవ్ మొహమ్మద్ రెండు వికెట్లు తీయగా, ఫిడెల్ ఎడ్వర్డ్స్, రెయాడ్ ఎమ్రిట్, డ్వేన్ బ్రావో తలా ఒక వికెట్ తీశారు. ముందుగా రిచర్డ్ లెవీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఫోర్లు, సిక్సర్లతో మైదానం హోరెత్తించాడు. అగ్నికి వాయువు తోడైనట్లు లెవీకి డివిలియర్స్ జత కలవడంతో స్కోరుబోర్డు ఉరకలెత్తింది. ఈ ఇద్దరు రెండో వికెట్‌కు 42 బంతుల్లోనే 104 పరుగులు సాధించి సౌతాఫ్రికా భారీ స్కోరుకు బాటలు వేశారు. లెవీ ఔటైనప్పటికీ, సారెల్ ఎర్వీతో కలిసి డివిలియర్స్ జట్టు స్కోరును 200 దాటించాడు.

స్పోర్ట్స్

ముకేష్ వికెట్ల వేట.. 30వసారి 'ఇరానీ' విజేతగా రెస్టాఫ్ ఇండియా..!

భారత వన్డే జట్టులో చోటు కోల్పోయిన రిషభ్ పంత్ దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటాడు. ఆటగాడిగా ధనాధన్ బ్యాటింగ్‌తో అలరించే పంత్ ఈసారి కెప్టెన్‌గా రెస్టాఫ్ ఇండియా(=వర్ నాట ×అఎఖు)కు టైటిల్ అందించాడు. ఇరానీ కప్ (×ఖీఅఅ జబజూ) ఫైనల్లో ముకేశ్ కుమార్(2–84, 33–6) ఎనిమిది వికెట్లతో విరచుకుపడగా.. పంత్ సారథ్యంలోని రెస్టాఫ్ ఇండియా 167 పరుగుల తేడాతో జమ్ము కశ్మీర్‌ను ఓడించింది. దాంతో రికార్డు స్థాయిలో ముప్పయ్యోసారి ట్రోఫీని ముద్దాడింది. ఇరానీ ట్రోఫీ 2026–27 ఫైనల్లో రెస్టాఫ్ ఇండియా అదరగొట్టింది. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ సనత్ సాంగ్వన్(55) అర్ధ శతకంతో శుభారంభమివ్వగా.. స్మరణ్ రవిచంద్రరన్(135) సూపర్ సెంచరీతో కదం తొక్కాడు. అనంతరం 279 పరుగుల ఛేదనలో జమ్ము కశ్మీర్ బ్యాటర్లను పేసర్ ముకేశ్ కుమార్ (2–84, 33–6) వణికించాడు. బుల్లెట్ బంతులతో నిప్పులు చెరిగిన ముకేశ్ ఏకంగా ఆరుగుని ఔట్ చేసి ప్రత్యర్థిని కోలుకోలేని దెబ్బతీశాడు. దాంతో.. జమ్ము 111 రన్స్‌కే కుప్పకూలింది. ఆల్‌రౌండ్ షోతో కనబరిచి 167 పరుగుల తేడాతో గెలుపొందిన రెస్టాఫ్ ఇండియా 30వ సారి ఈ టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచింది. తద్వారా జట్టుకు ట్రోఫీ కట్టబెట్టిన రెండో వికెట్ కీపర్‌గా పంత్ గుర్తింపు సాధించాడు. ఖతర్నాక్ శతకంతో విజయంలో భాగమైన స్మరణ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

విశ్వక్‌సేన్ 'కల్ట్' విడుదల అప్పుడే

విశ్వక్‌సేన్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కల్ట్'. తారక్ సినిమా పతాకంపై సందీప్ కాకరాల భారీ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్‌ని పూర్తి చేసుకున్నది. హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో నిర్మించిన భారీసెట్‌లో వందలాది మోడల్స్‌తో 40-50 రోజుల పాటు జరిగిన కీలక సన్నివేశాల చిత్రీకరణతో షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు. భారతీయ భాషలతోపాటు విదేశీ భాషల్లో కూడా ఈ సినిమాను విడుదల చేస్తున్నామని, ఈనెల 30న ప్రపంచవ్యాప్తంగా 'కల్ట్' విడుదల కానున్నదని మేకర్స్ చెప్పారు. గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మురళీశర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, తారక్ పొన్నప్ప, ప్రజ్ఞ ఇతరపాత్రధారులు. ఈచిత్రానికి మాటలు: తరుణ్‌భాస్కర్, సౌండ్ డిజైన్: 'యానిమల్'ఫేం సచిన్.

ఓ వైపు శాంతం మరోవైపు రౌద్రం

ప్రస్తుతం సాయిపల్లవికి మహర్దశ నడుస్తున్నది. ఒక కథానాయికగా దేశవ్యాప్తంగా తిరుగులేని గుర్తింపు రావడం అరుదైన విషయం. అన్ని భాషలకు చెందిన ప్రేక్షకులూ తమ హీరోయిన్‌గా ఓన్ చేసుకోవడం ఈ మధ్య సాయిపల్లవి విషయంలోనే జరిగిందని చెప్పక తప్పదు. వచ్చే నెలలో రెండు వారాల తేడాతో ఆమె సినిమాలు రాబోతున్నాయి. వాటిలో మొదటిది నితీష్ తివారీ 'రామాయణ: పార్ట్ 1'. ఈ పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యంలో సాయిపల్లవి సీతామహాసాధ్విగా కనిపించనున్నారు. సరిగ్గా ఈ సినిమా విడుదలైన రెండు వారాలకు, అంటే.. నవంబర్ 20న ధనుష్ హీరోగా రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఓం: చాప్టర్ 1' విడుదల కానున్నది. ఇందులో సాయిపల్లవిది కీలకమైన పాత్ర. యాక్షన్, ఎమోషన్స్‌తో ఆమె పాత్ర సాగుతుందని సమాచారం. రెండు వారాల గ్యాప్‌తో రెండు పొంతన లేని పాత్రల ద్వారా ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని సాయిపల్లవి పంచనున్నదని సినీవర్గాలు అంటున్నాయి. ఈ ప్రయత్నాలు రెండూ ఫలిస్తే.. సాయిపల్లవి క్రేజ్ దేశవ్యాప్తంగా మరింత పెరగడం ఖాయమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మట్టితో మమేకమైన కూలీ కథ

హీరో శర్వానంద్ నటిస్తున్న ఇంటెన్స్ పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్‌నంది దర్శకుడు. కేకే రాధామోహన్ నిర్మాత. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకున్నది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈసినిమా టీజర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. గ్రామీణ జానపద శైలిలో సాగే వాయిస్ ఓవర్‌తో టీజర్ మొదలైంది. బొగ్గుల గుట్ట అనే గ్రామాన్ని అక్కడి నాగరికతనూ, పగలు, ప్రతీకారాలు, భక్తి, మూఢ విశ్వాసాల నేపథ్యంలో టీజర్ సాగింది. శర్వా రఫ్ అండ్ రగ్డ్ లుక్‌లో మట్టితో మమేకమైన ఓ సాధారణ కూలీగా కనిపించారు. అనుపమ పరమేశ్వరన్ పాత్ర కూడా సీరియస్ మోడ్‌లో ఆసక్తిని రేకెత్తించేలా ఉన్నది. 1960ల ప్రారంభంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోని ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో సాగే ఈ కథను దర్శకుడు సంపత్‌నంది ఎంతో సహజంగా, నేటివిటీతో తెరకెక్కిస్తున్నట్టు టీజర్ చెబుతున్నది. రా, ఇంటెన్స్, రూటెడ్ ప్రపంచాన్ని టీజర్ ఆవిష్కరించింది. డింపుల్ హయాతీ మరో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కిశోర్‌కుమార్ అరోకియా, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



'చకోర' ఓ అమ్మ చెప్పిన కథ

శ్రవణ్, మలైకా టి వాసుపల్ జంటగా నటించిన చిత్రం 'చకోర -- లూనార్ లవ్ బర్డ్'. మంగా శ్రీనివాస్ దర్శకుడు. చింతాడ హేమారావు నిర్మాత. అక్టోబర్ 9న సినిమా థియేట్రికల్ రిలీజ్ కానున్నది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ వైజాగ్‌లో జరిగింది. ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ అతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'ఇదొక అమ్మ చెప్పిన ప్రేమకథ. కేవలం వర్షపునీళ్లతోనే దాహం తీర్చుకునే విశిష్టమైన పక్షి చకోర. ఆ పక్షిలాగే మనం కూడా స్వచ్ఛమైన పేమ కోసమే వేచి చూడాలని, అలాగే.. చకోర పక్షికి జాబిల్లిని చేరాలని కోరిక. దాని కోసం అలుపెరగకుండా ప్రయాణిస్తుంది. ఆ ప్రయత్నంలోనే మరణిస్తుంది. మనం కూడా చకోర పక్షిలా లక్ష్యాన్ని చేరుకునేందుకు అవిశ్రాంతంగా శ్రమించాలని ఈ సినిమా ద్వారా చెబుతున్నాం' అని దర్శకుడు మంగా శ్రీనివాస్ అన్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల హీరోహీరోయిన్లు శ్రవణ్, మలైకా ఆనందం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందం అంతా మాట్లాడారు.